

2వ పేజీలో...

## సంఖ్యల బడ్జెట్ కాదు... మాది ప్రజా బడ్జెట్

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

ఖమ్మం మార్చి 22, ప్రభాతవార్త

మాది పీపుల్స్ బడ్జెట్. సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 23, మార్చి 2026 16 పేజీలు


**కొత్తగూడెం, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్యాలయం లేదా ఒకే స్థలంలో నాలుగు సంవత్సరాల కు పైగా పనిచేస్తున్న ఉద్యోగులను ఆ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి బదిలీ చేసే నిబంధన విధించింది. అయితే జిల్లాలోని కొన్ని శాఖల్లో మాత్రం సీనియర్లు ఒకే కుర్చీని పట్టుకొని వేలాడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఒకే శాఖలో పాతుకు పోవడంతో పరిపాలన ముందుకు సాగడం లేదంటూ పలువురు ఆరోపి స్తున్నారు. ఏళ్ల తరబడి దీర్ఘకాలికంగా ఒకే చోట కొనసాగుతూ ఉండడంతో ప్రజా పరిపాలన పై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని పలువురు చెప్పుకుంటున్నారు కానీ కొంతమంది తమ ఇన్ఫ్లుయెన్స్ ఉపయోగించి డిప్యూటేషన్లో బదిలీలు తమ వరకు రానీయకుండా చూసుకుంటున్నారు.



16 లో..

# ప్రభుత్వ శాఖలో పాతుకుపోయారు!

ప్రజా పరిపాలన పై తీవ్ర ప్రభావం..

చేతివాటం ప్రదర్శిస్తున్న సీనియర్లు

కలెక్టరేట్‌లో అత్యంత కీలక విభాగాల్లో కూడా ఇదే తంతు

బదిలీలు చేయాలంటున్న సహోద్యోగులు

తమపై అధికారులకు ఎంతో కొంత చెప్పి పంపం గడుపుకుంటున్నారు ఒకేచోట ఏళ్ల తరబడి ఉండడంతో ఆ శాఖ మరింత పట్టు సాధించి తాము చెప్పిందే జరగాలని శాసించే స్థాయికి చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా పంచాయ తీరాజ్ డిఆర్డిఏ రెవిన్యూ శాఖలో ఈ పరిస్థితి మరింత దారుణంగా కనిపిస్తోంది.

### దీర్ఘకాలిక కొనసాగింపుతో ప్రజా పరిపాలనపై ప్రభావం

తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్యాలయం లేదా స్థలంలో నాలుగు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న



2 లో..

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు భావితరాలకు దార్శనిక దేవాలయాలు

కళాశాల ఐటిఐ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

మధిర కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంపై విచారణ నిర్వహించాలని ఆదేశం

రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని డిప్యూటీ సీఎం హామీ

నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం సుడిగాలి పర్యటన

మధిర మార్చి 22 ప్రభాతవార్త

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం నియోజకవర్గ పరిధిలో ఆకస్మిక సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఖమ్మంలో కార్యక్రమాలలో పాల్గొన్న వలసిఉన్న ఆయన నేరుగా బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం చేరుకున్నారు. గ్రామ శివారులో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల భవన నిర్మాణ పనులు జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్,



దుమ్ముగూడెం ఆనకట్టకు

16 లో..

## పెనుముప్పు పొంచిఉందా..!

వేలకోట్ల రూపాయలు బంగాళాఖాతంలో కలిసినట్లేనా..

ప్రకృతి వినాశనం,పర్యావరణం పరిహాసం

అభివృద్ధి మాటున జరుగుతున్న విధ్వంసం

పెను నష్టం సంభవించితే కారకులెవరు..?

రాజమార్గాల అనుమతి తాత్కాలితమా,శాశ్వతమా..!

అశ్వాపురం, ప్రభాతవార్త

అశ్వాపురం మండలంలోనిబట్టీల గుంపు, రాంనగర్ ఇసుక రీచ్ లలో గోదావరి నది లో రాత్రి పగలు తేడా లేకుండా తోడుతున్న ఇసుక వల్ల పెనుముప్పు పొంచి ఉందా, విచ్చలవిడిగా నిర్దేశిత లోతులో కాకుండా రెట్టింపు మొత్తం లోతులో , పరిధి దాటిన విస్తీర్ణంలో ఇసుక తోడటం వలన,

## ఆ కార్యాలయంపై ఏసీబీ నిఘా?

ఇల్లందు, ప్రభాతవార్త:

“అన్యాయార్జితం అగ్నిపాలు“ అన్నారు పెద్దలు. కానీ, ఆ రెవెన్యూ కార్యాలయంలోని కొందరు అధికారులకు ఆ భయం లేనట్టు కనిపిస్తోంది. సామాన్యుడి కష్టార్జితాన్ని పిండుకుంటూ, చట్టాన్ని

అవినీతి కోటపై నివేదిక సేకరిస్తున్న ఇంటిలిజెన్స్ వ్యవస్థ

విధుల్లో చేరిన నాటి నుంచి నేటి వరకు పనితీరుపై ఆరా

కార్యాలయం వద్ద దళారి వ్యక్తుల కదలికలపై ఆరా .?

ఆ అధికారికి రక్షణ కోటగా దళారీ




2వ పేజీలో...

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు భావితరాలకు దార్శనిక దేవాలయాలు

మొదటి పేజీ తరువాయి..



అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విక్రమార్క. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను అధికారులతో కలిసి నిషితంగా పరిశీలించిన ఆయన పలు సూచనలను చేశారు. నిర్మాణ పనులలో ఎటువంటి జాప్యం జరగవద్దని అలాగే నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నదని భవిష్యత్ తరాలకు దార్శనికమైన దేవాలయాలుగా ప్రజా ప్రభుత్వం నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిలువనున్నాయని ఆయన అన్నారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనాల నిర్మాణాలను పరిశీలించారు. నిర్ణీత సమయంలో గా భవన నిర్మాణాలన్నీ పూర్తి కావాలని ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిపై ఆయన అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించిన ఆయన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయడంతో పాటు గుత్తేదారులపై ఒత్తిడి తేవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంపై విచారణ చేయండి మధిర మండల పరిధిలోని ఆత్కూరు శివారులో ఉన్న సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన ప్రమాదంపై విచారణ నిర్వహించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్ వద్దకు జిల్లా కలెక్టర్ దుడిశెట్టి అనుదీప్ సి పి సునీల్ దత్ అగ్నిమాపక శాఖ అధికారులు సింగరేణి రెస్క్యూ టీం అధికారులు, ఎన్డీఆర్ ఎఫ్ అధికారులతో కలిసి ఆయన కోల్డ్ స్టోరేజ్ ను పరిశీలించారు. స్టోరేజ్ లో జరిగిన అగ్నిప్రమాదంపై విచారణ నిర్వహించాలని ఇన్సూరెన్స్ కు సంబంధించి పూర్తిస్థాయి వివరాలు తెలుసుకొని రైతులకు న్యాయం జరిగేలా బీమా కంపెనీ ల నుండి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే మంటలు పూర్తిస్థాయిలో అదుపులోకి తీసుకురావడంతో పాటు ఎటువంటి ప్రమాదం సంభవించకుండా పనులు చేపట్టాలని ఆయన రెస్క్యూ ఫైర్ ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన రైతులతో మాట్లాడుతూ ప్రమాదం లో నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ జిల్లా మైనార్టీ నాయకులు జావేద్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కర్నాటి రామారావు పులిబండ్ల చిట్టిబాబు మిర్యాల రమణ గుప్తా ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆ కార్యాలయంపై ఏసీబీ నిఘా?

మొదటి పేజీ తరువాయి..

తుంగలో తొక్కుతూ సాగిస్తున్న ఖీఅవినీతి లీలలుఖీ ఇప్పుడు నిఘా వర్గాల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా ఈ కార్యాలయం చుట్టూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పెరగడం, తెర వెనుక భారీ డీల్స్ నడుస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

### దళారీతో అధికారి దోస్తీ.. సెటిల్మెంట్లే పరమావధా?

కార్యాలయంలో ఫైళ్లు కదలాలంటే అధికారి కంటే ముందు 'దళారీ' కనుసన్నలు ఉండాల్సిందేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఒక ఫిర్యాదుదారుడి విషయంలో సదరు అధికారి నేరుగా జోక్యం చేసుకోకుండా, తన నమ్మకస్తుడైన దళారీ ద్వారా డబ్బులు ఇప్పించడం వెనుక ఉన్న మర్మమేమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. ఇది అప్పు తీర్చడమా? లేక ఏసీబీకి దొరక్కుండా సాగిస్తున్న ముందస్తు 'రివర్స్ సెటిల్మెంటా'? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### చట్టం కళ్లుగప్పి.. రెండో భార్యకు లీగల్ హెయిర్ సర్టిఫికెట్!

అవినీతి ఏ స్థాయిలో పేరుకుపోయిందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. మొదటి భార్య బతికి ఉండగానే, నిబంధనలకు విరుద్ధంగా రెండో భార్యకు ఖీఫ్యామిలీ లీగల్ సర్టిఫికెట్ఖీ జారీ చేయడం వెనుక పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అర్హులైన వారసులకు అన్యాయం చేస్తూ, అనర్హులకు సర్టిఫికెట్లు కట్టబెట్టడం వెనుక ఉన్న ఆ అంతర్గత మతలబు ఏమిటో విచారణలో తేలాల్సి ఉంది. "అధికారం




అండతో చేసే అవినీతి.. పునాది లేని గోడ వంటిది. అది ఎప్పుడైనా కూలిపోక తప్పదు.

### "ముగియనున్న నిఘా పర్వం?

అపరిచిత వ్యక్తులు నిరంతరం కార్యాలయం చుట్టూ తిరగడం, రికార్డుల గదిలోకి అనధికారిక ప్రవేశాలు ఉండటంతో ఏసీబీ నిఘా పెట్టినట్లు సమాచారం. అవినీతి తిమింగలాల జాతకం మరికొద్ది రోజుల్లోనే బయటపడనుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ప్రత్యేకంగా ఒక వ్యక్తి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫామ్ తో పాటు వివరాలు ప్రైవేటు వ్యక్తుల చేతికి రావడంతో పాటు వాటిని నేరుగా దరఖాస్తుదారుడు ఇంటికి వెళ్లి భేరసారాలు చేస్తున్నారంటే ఈ దళారీ వ్యవస్థకు చెందిన వ్యక్తులకు అధికారులకు సత్సంబంధాలు ఉన్నట్లే తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణ ఇటీవల పట్టణంలోని ఓ మహిళ తన భర్త విద్యుత్ షాక్ తో మృతి చెందగా లీగల్ ఎయిర్ సర్టిఫికెట్ పొందేందుకు దరఖాస్తు చేసుకోగా ఆ సర్టిఫికెట్ మంజూరు చేయిస్తానంటూ అధికారి సామాజిక వర్గానికి చెందిన ఓ దళారి 50 వేలు బేరం పెట్టుకొని ముందుగా 25వేలు ఉన్న స్వీకరించి ఆ సర్టిఫికెట్ ఇచ్చేందుకు సిద్ధపడగా ఆ విషయం బట్టబయలైంది. కొందరి అధికారుల, ఓ ప్రజా ప్రతినిధిసమక్షంలో పంచాయితీ నిర్వహించి దీన్ని సరిచేసి ముందుగా తీసుకున్న 25 వేలను తిరిగి సదరు మహిళలకు ఇప్పించినట్లు సమాచారం మచ్చుకు ఇవి మాత్రమే బయటికి తెలిసినవి ఇంటెలిజెన్స్ నిఘా విభాగం ద్వారా మరికొన్ని బయటపడే ఇవి ఉన్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా ఈ దళారీ వ్యవస్థ మండలంలోని గిరిజన ఇతరులు ఎవరైతే భూములు కలిగి ఉన్నారు వారి వివరాలను సదరధికారి ద్వారా కార్యాలయం నుండి సేకరించి వారిని బెదిరింపులకు గురిచేసి డబ్బులు దండుకున్నట్లు, ఏజెన్సీ, ఫ్యామిలీ మెంబర్ ఇతరత్రా సర్టిఫికెట్లు సైతం చేయించి లక్షల దండుకున్నట్లు దీనిపై పూర్తి వివరాలు ఇంటెలిజెన్స్ సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. దొరికిన దళారీపై కేసు ఎందుకు నమోదు చేయలే..? ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు

విషయంలో కార్యాలయం నుండి వివరాలు సేకరించి సదరు మహిళ దగ్గరికి వెళ్లి 50 వేలకు బేరం కుదిరించుకొని 25 వేలు ముందస్తుగా తీసుకొని పట్టుబడిన ఆ దళారీపై ఇటు రెవెన్యూ అటు ఓ శాఖఅధికారి మధ్యవర్తి వ్యవహరించిన ప్రజాప్రతినిదులు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించలేదు. ఇలాంటి వారిని ఉపేక్షిస్తే ఇటు ప్రభుత్వం అట్టి అధికారుల పనితీరుపై ప్రజలకు నమ్మకం పోయే విధంగా ఉంది. ఆ దళారుని కాపాడడం వెనక ఆంతర్యం ఏంటి అనేది ఇప్పటికి అర్థం కాని పరిస్థితి. ఈ విషయమై ఇప్పటికే జిల్లా రెవెన్యూ జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ ఇంటిలిజెంట్ ఏసీబీ అధికారులకు బాధితులతో పాటు సదరు కార్యాలయం నుండి ఇబ్బందులు ఎదుర్కొం టున్న ప్రజలు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. కేవలం ఈ కార్యాలయం వద్ద ఆ నలుగురు వ్యక్తులకే పనులు జరుగుతున్నాయి ఎందుకు అధికారులు ఆ నలుగురు చెప్పిన పనులు చేస్తున్నారనే దానిపైన సైతం ఫిర్యాదుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే పట్టణంలో కొన్ని కార్యాలయంలో పనులు కొందరు ప్రైవేటు వ్యక్తులు చెప్తేనే అధికారులు చేయాలని వారు వస్తేనే ఆ పనులు అవుతాయి అన్న విధంగా వ్యవస్థ ఇక్కడ నడుస్తున్నట్లు దీనిపై సైతం జిల్లా కలెక్టర్ ఇంటిలిజెంట్ విభాగానికి ప్రజలు పోస్ట్ కార్డు రూపంలో ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

# సంఖ్యల బడ్జెట్ కాదు... మాది ప్రజా బడ్జెట్

మొదటి పేజీ తరువాయి..

సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కాంగ్రెస్ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఇల్లు ఎక్కడ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుందని అన్నారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు. యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకుఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతో పాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు. విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం అన్నారు. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాంఉద్యోగుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం అన్నారు. రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం తెలిపారు. విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు. హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది. ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందు బాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజ లకు అందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌక ర్యం పొందుతున్నారు అని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనసభ మాజీ సభ్యులు కొండ బాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజ న్య, వేజండ్ల సాయి కుమార్,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, కాపా మురళి కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మూదుముంతల గంగరాజు యాదవ్,పగడాల మంజుల, బుక్కా కృష్ణవేణి,కీలారి అనిల్ కుమార్, గాదెల ఝాన్సీ,శ్రీలత, కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకు విరిగింది...
## వట్టి చేతులే మిగిలే...

### వైద్యానికి 15 లక్షలవుతుంది...

### దాతల సాయం కోసం ఎదురు చూపు...

*కొణిజర్ల మార్చి 22ప్రభాత వార్త :*

పేదరికంలో పుట్టడమే నేరమా అంటే నిజమే అన్నట్లుంది..ఓ పేదింటి కుటుంబం దుస్థితి.. చిన్నవయసులోనే తండ్రి మరణంతో శోకంలోకి నెట్టబడినా.. అమ్మ, తమ్ముడికి తోడుగా అదో ఇదో పనులు చేసుకొని బతుకు బండి నెట్టుకొస్తున్న తరుణంలో అనుకోని రీతిలో యాక్సిడెంట్ ప్రమాదం చోటు చేసుకొని కాలు విరిగి నుజ్జయింది. దీంతో వైద్యానికి లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో..ఏకంగా ఆ పేదింటి బతుకే విరిగి, వట్టి చేతులు మిగిలడంతో..దాతల సహాయం కోసం రోడ్డున పడి ఆర్థిస్తూ, తన కొడుకుకి ప్రాణ బిక్ష పెట్టండని వేడుకుంటున్న ఆ తల్లి దీన స్థితిపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామానికి చెందిన ముత్యాల అఖిల్ , (వయసు 22) ప్రమాదవశాత్తు అనుకోని రితిలో యాక్సిడెంట్కు గురై కాలు విరిగి నుజ్జయింది. చికిత్స కోసం ఖమ్మం తీసుకొని వెళ్లగా వైద్యులు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు పంపడంతో హుటాహుటిన తీసుకొని వెళ్లి అమీర్ పేట లోని వెల్ నెస్ హాస్పిటల్ కి



తరలించడం జరిగింది. అక్కడ జాయిన్ చేసుకున్న వైద్యులు, చికిత్సకు 15 లక్షల ఖర్చవుతుందని తెలపడంతో.. చేతికొచ్చిన కొడుకు వైద్యం కోసం అతని తల్లి పుట్టెడు శోకంతో రోడ్డున పడి అప్పులు, దాతల సహాయంకోసం చెంగు చాస్తూ దీనంగా బతిమాలుతుంది. కాగా బాధితుని తండ్రి చిన్న వయసులోనే చనిపోవడంతో అతని భార్య రాధమ్మ అన్నీ తానై తన ఇద్దరు కొడుకులను కూలి పనులకెళ్తూ నెట్టుకొస్తూ ఉండగా ,చిన్న కొడుకు అభిలాష్ ఇంటర్తో చదువు మానేసి కోకో కోలా కంపెనీలో ఆటో డ్రైవర్గా పని చేస్తూ ఉండగా, పెద్ద కొడుకు అఖిల్ కూడా ఇంటర్తో చదువు మానేసి చికెన్ కొట్లో పనిచేస్తూ, తన తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ కాలం వెళ్లదీస్తూ నెట్టుకొస్తున్న తరుణంలో..తన పెద్ద కొడుకు అఖిల్ కి యాక్సిడెంట్ రూపంలో కాలు కోల్పోఏ దుస్థితికి ఏర్పడి,వట్టి చేతులతో రోడ్డున పడ్డామని, దాతలు పెద్ద మనసుతో ముందుకొచ్చి సహాయం అందించి, ఆదుకుని ప్రాణ బిక్ష పెట్టండని ప్రాధేయపడుతూ విన్నవిస్తున్నారు.. చేసేది చిన్న సాయమే ఐనా అట్టి సహాయం కోసం ఓ ప్రాణం ఎదురు చూస్తుందని మర్చిపోవద్దు..సహాయం చేయాలనుకుంటే.. యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నెంబర్, కి 918010061846460, ఐఎఫ్ఎస్సి కోడ్ యుటీఐబి 0000273..లేదా ఫోటోలో కనబడుతున్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి సహాయం అందించాలని కోరుతున్నారు.

## నేటి నుండి కామేపల్లిలో వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు సకాలంలో హాజరు కావాలి

### ఎంపీడీవో రవీందర్, ఎంపీవో శాస్త్రి

*కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని పంచాయ తీ వార్డు మెంబర్లకు సోమవారం నుండి ఈనెల 28 వరకు శిక్షణ తరగతులను కామేపల్లి రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లుఎంపీడీవో జి.రవీందర్, ఎంపిఓ వివిఎస్ శాస్త్రి ఆదివారం తెలిపారు.12 పంచాయి తీలకు సంబంధించిన 114 మంది వార్డ్ మెంబర్లు కు తొలి విడతలో శిక్షణ ఇస్తు న్నట్టు తెలిపారు.బర్లగూడెం, బాసిత్ నగర్, కెప్టెన్ బంజర, గరిడేపల్లి, గోవింద్రా ల, జగన్నాథ్ తండా, జాస్తిపల్లి,జోగ్గూడెం,కామేపల్లి, కొమ్మినేపల్లి, కొత్త లింగాల, లాల్య తండా గ్రామ పంచాయితీలకు చెందిన వార్డు మెంబర్లు సకాలంలో ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.శిక్షణా తరగతులకు వార్డు సభ్యు లు అందరూ హాజరయ్యేలా పంచాయతీ కార్యదర్శులు,ఈ పంచాయతీ ఆపరేటర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## అగ్ని ప్రమాదంలో రెండు పూర్తి పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మంగువాయి బాడువ గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిల్లు



పూర్తిగా దగ్ధమయ్యాయి మంగువాయి బాడువా గ్రామానికి చెందిన పర్షిక వెంకటమ్మ కల్లూరి ముద్దరాజులకు చెందిన పూరిల్లు ఈ అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామగ్రి బట్టలు కొంత నగదు వంట సామాగ్రి ధాన్యం అగ్నికి ఆహుతి అయ్యాయి చుట్టుపక్కల ప్రజలు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది అగ్ని ప్రమాద సమాచారాన్ని భద్రాచలం అగ్నిమాపక కేంద్రానికి స్థానికులు తెలపగా అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది ఈ అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది

## ఆటో ప్రమాదంలో వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన ఆటో ప్రమాదంలో ఆటో డ్రైవర్ తుర్కావెంకట నరసింహారావు (52) అక్కడికక్కడే మృతి చెందాడు పాల్వంచకు చెందిన మృతుడు తురక వెంకట నరసింహారావు అతని భార్య నాగమణిలు దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామానికి తమ బంధువుల వద్ద జరిగే ఫంక్షన్కు వచ్చారు ఫంక్షన్ అయినా అనంతరం ఆటోలో తిరిగి భద్రాచలం వెళ్తుండగా తూరుబాక గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా కొట్టింది దీంతో ఆటో నడుపుతున్న వెంకట నరసింహారావుకు తీవ్ర గాయాలయి అక్కడకక్కడే మృతి చెందాడు ఆటోలో ఉన్న అతని భార్య నాగమణికి స్వల్ప గాయాలయ్యాయి సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అటువైపుగా వెళ్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు క్షతగాత్రులకు ప్రాథమిక పరీక్షలు దుమ్ముగూడెం మండలం నుండి భద్రాచలం వైపు వెళ్తున్న స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ త్నెల్ల వెంకటరావు ప్రమాద సంఘటన జరిగిన ప్రాంతం వద్ద ఆగి క్షతగాత్రులను పరీక్షి ంచారు తీవ్రంగా గాయపడిన వెంకట నరసింహారావును పరీక్షి ంచారు హుటాహుటిన క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా భద్రాచలం తరలించే్న దుకు కృషి చేశారు



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్...

### 50వేల రూపాయలు విలువైన సామాగ్రి నష్టం...

*సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రభావం మూలంగా ఇంట్లో రూ 50 వేల రూపాయలు విలువైన సామాగ్రి నష్టం జరిగిన సంఘటన సత్తుపల్లి మండలం బేతుపల్లి ఎస్టీ కాలనీలో ఆదివారం జరిగింది. బేతుపల్లి ఎస్టి కాలనీకి చెందిన వడ్డంగి అశోక్ ఇంట్లో ఎవరూ లేనిసమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగటంతో ఫ్రిడ్జ్, కుక్కర్, మిక్సీలు , పూర్తిగా కాలిపోయినట్లు వీటి విలువ 50 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. సామాన్య వ్యవసాయ కూలి చేసుకుని జీవించే గిరిజన కులానికి చెందిన అశోక్ ఇంట్లో ఆకస్మికంగా జరిగిన ఈ విద్యుత్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన సామాగ్రిని స్థానిక సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) పరిశీలించి విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయమని కోరారు.






## మనస్థాపనతో వ్యక్తి మృతి.,

*ఎర్రుపాలెం, మార్చి 22: ప్రభాతవార్త.*

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన యన్నం వెంకటరామిరెడ్డి (70) అనే వ్యక్తి మనస్థాపంతో కట్టలేరు బ్రిడ్జికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం ఉదయం జరిగింది.స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాలు బనిగండ్లపాడు గ్రామంలో మృతుడు వెంకటరామిరెడ్డికి ఉన్న మూడు కుంటల భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తులకు విక్రయించాడు. కొన్న వ్యక్తులు వెంకటరామిరెడ్డికి కొంత నగదుగా కూడా ఇచ్చి ఉన్నారు.మిగిలిన డబ్బు ఇవ్వకుండా గ్రామానికి చెందిన 7 వ్యక్తులు ఆ స్థలం గ్రామ ఎ ం చా యి ు తీ కి సంబంధించినది,స్థలం ఎవరు అమ్మకూడదు, ఎవరు కొనకూడదు అని బెదిరించారని ఆ ఏడుగురు వ్యక్తులు భూమి కొన్న వారు తనకు డబ్బులు ఇవ్వకుండా అడ్డుపడుతు న్నారని తన సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు.దీంతో వెంకటరామిరెడ్డి కొద్దిరోజులుగా మనోవేదనకు గురై అట్టి భూమి తనకు చెందకుండా, అమ్ముకోకుండా అడ్డు పడుతున్నందువలన ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నాడు.మృతుని భార్య ఆదెమ్మ ఫిర్యాదు మేరకు మృతుని మరణానికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.



## షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్ళు దగ్ధం

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త:*



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్ళు దగ్ధమైన సంఘటన ఆదివారం ఉదయంమండల పరిధిలోని కొత్త నారంవారిగూడెంలో చోటు చేసుకుంది. కొత్తనారంవారిగూడెంకు చెందిన కిన్నె శ్రీను, కిన్నెర అర్జున్‌లకు చెందిన రెండుగ హాలలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి గ జుతిపకరణాలు,ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి.

## విద్యుత్ ఉచ్చు తగిలి యువకుని మృతి

*మణుగూరు,ప్రభాత వార్త, మార్చి 22:*

మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన కుంజా సుమన్ (33) అడవికి వంట చెరుకు కోసం వెళ్లి విద్యుత్ ఉచ్చు తగిలి మృతిచెందాడు. ఆదివారం కుంజా సుమన్ గ్రామస్తులతో కలిసి వంట చెరుకు కోసం అడవికి వెళ్లారు. ఈ క్రమంలో వన్యప్రాణుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ ఉచ్చు తగిలి సుమన్ మృతి చెందాడు. మణుగూరు సీ ఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు


**దస్తావేజులు పోయినవి**

చింతకాని మండలం పందిలపల్లి గ్రామానికి చెందిన ఇనుకుల్లా సుధాకర్ రెడ్డి S/Oతిరుపతిరెడ్డి నాకు పందిళ్ళపల్లి గ్రామం లో డాక్యుమెంట్ నెంబర్ 95/13 2017 సంబంధించిన ఇండ్ల స్థలం కలదు. ఆట్టి స్థలమునకు గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది, లింక్ డాక్యుమెంట్ 4916/17 అనుగల రెండు ఒరిజినల్ డాక్యుమెంట్లు 5/12/2025న ఖమ్మం నుండి పందిలపల్లి వస్తున్న సమయంలో మార్గం మధ్యలో డాక్యుమెంట్లు ఉన్న కవర్ పోయినది డాక్యు మెంట్లు కవర్ కోసం అనేక మార్లు పందిల్ల పల్లి నుండి ఖమ్మం మధ్యలో ఎన్ని సార్లు వెతికినా దొరకలేదు కావున నాయందు ద యవుంచి నాకు డాక్యుమెంట్లు అందించి న్యాయం చేయగలరు

ఇట్లు : తమ విధేయుడు

ఇనుకుళ్ళ సుధాకర్‌రెడ్డి 9912833464

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- బూర్గంపహాడ్ యువకుడు గోనెల నానికి రాష్ట్ర స్థాయి సత్కారం
- స్వర్ణనంది ఉగాది అవార్డు-2026తో సేవలకు గుర్తింపు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** సమాజానికి సేవ చేయడం తన జీవిత లక్ష్యంగా తీసుకుని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బూర్గంపాడు మండలానికి చెందిన యువ సామాజిక సేవకుడు గోనెల నాని రాష్ట్ర స్థాయిలో గౌరవం అందుకున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రతిష్టాత్మకమైన "స్వర్ణనంది ఉగాది అవార్డు-2026" ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఖమ్మం నగరంలో మొగిలి ఎన్.ఎస్. ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ముదిరాజ్ బజార్‌కు చెందిన ఆయన గత కొన్నేళ్లుగా సమాజ సేవలో ముందుండి ప్రజలకు సహాయసహకారాలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తం అందించేందుకు ముందున్నాడు. ఇప్పటివరకు 27 సార్లు రక్తదానం చేసి అనేక మందికి ప్రాణదాతగా నిలిచారు. అంతేకాకుండా పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించి యువతలో రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారు. గోదావరి నదికి వచ్చిన వరదల సమయంలో బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఆహారం, దుస్తులు, అవసరమైన వస్తువులు అందించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తూ సహకారం కూడా అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో గోనెల నాని ముందుండి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న యాచకులకు 50 రోజుల పాటు ఉచిత భోజన వసతి కల్పించడం వంటి సేవా కార్యక్రమాలకు, కరోనా సమయంలో మృతదేహాలను కుటుంబ సభ్యులు కూడా తాకడానికి భయపడిన పరిస్థితుల్లో దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించి నిర్వాహకులు గోనెల నానికి "స్వర్ణనంది ఉగాది అవార్డు-2026" అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ఖమ్మంలోని కృష్ణకార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత డా॥ పాలకుర్తి కృష్ణ అధ్యక్షులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రముఖ కమెడియన్, యాంకర్ మొగిలి గుణకర్ కన్వీనర్‌గా వ్యవహరించగా, సినీ నటుడు, భక్తి గీతాల గాయకుడు నాగసాయి కో-కన్వీనర్‌గా పాల్గొన్నారు. పలువురు కళాకారులు, ప్రముఖులు, సామాజిక సేవకులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు. ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కల్పించిందని, భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత ఉత్సాహంతో కొనసాగిస్తానని తెలిపారు.

# మీ కోసం మీమున్నాం ఆధ్వర్యంలో నిరుపేదలకు సాయం



**చర్ల, మార్చి22,( ప్రభాతవార్త ):**

మీకోసం మేమున్నాం ఆధ్వర్యంలో వాల్ ఆఫ్ కైండ్ నైస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి పలువురు దాతల నుంచి సేకరించిన దుస్తులు చీరలు చిన్న పిల్లల బట్టలు ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొన్ని రోజుల నుండి ఆగిన ఈ వాల్ ఆఫ్ కైండ్ కార్యక్రమం కు అధిక ఆదరణ లభించడం సంతకు వచ్చిన పేదవారి ఆవస్యకత తెలియజేస్తూందని కావున వీలున్నంత మంది ప్రజలు తమతమ ఇండ్లలో ఉపయోగించని దుస్తులు వస్తువులను మీకోసం మేమున్నాం టీం కార్యాలయం వద్దకు చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు తోట శ్రీధర్ కర్ణాటి మధు దొడ్డి రమణారావు దొడ్డ ప్రభుదాస్ రాసకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద శిఖర ప్రతిష్ట



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలసిఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం వద్ద సోమవారం నూతన శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు స్వస్థి శ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ సంవత్సర చైత్ర మాసం శుద్ధ పంచమి తిథి సోమవారం శ్రీ సంగమేశ్వర స్వామి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం ఆలయ ప్రాంగణం లో నూతన శిఖర ప్రతిష్ఠ రుద్ర సహిత మహా మృత్యుంజయ యోగం శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు నూతన శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని గత రెండు రోజులుగా ఆలయంలో మహా గణపతి పూజ అంకురారోహణం రుద్ర కలశ ప్రతిష్ఠ సకల దేవతల ఆవాహన అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమం గోదావరి జలాలతో దేవాలయ శిఖరం మహా కుంభాభిషేకం, ఆలయ అర్చకులు దుడ్ల రాఘవ శర్మ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు నూతన శిఖర ప్రతిష్ట కార్యక్రమానికి అధిక సంఖ్యలో బిట్టు భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు ఈ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం లో బ్రహ్మశ్రీ ఆరుందల యశ్వంత్ శర్మ కనసాని నూతన ఆచార్యులు సిద్ధి వీరబ్రహ్మాచార్యులు ఎలబాక వినోదాచార్యులు పాల్గొని ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# సిఎస్సి హెల్త్ టెస్టులు రద్దు చేయాలి

- బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- మార్చి 30న హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా
- వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బీసీ డబ్ల్యూ ఎఫ్ సి. సిఐటియు నేతలు



**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి సిఎస్సి హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న హెల్త్ టెస్టులను రద్దు చేయాలని టెస్టుల పేరుతో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ విచారణ చేపట్టా లని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ ట్రక్షన్స్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్ రావు. వంగూరి రాముడు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులు భాగంగా ఆదివారం జీవో నెంబర్ 12 ను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 తారీఖున తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్రావు వంగూరి రాములు మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ పథకాలను సంక్షేమ బోర్డును సవరణ చేయాలన్నారు. సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం ఇష్టానుసారంగా దారిమళ్లిస్తోందని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అవకాశం ఇవ్వటం ద్వారాప్రభుత్వం అవినీతిని ప్రోత్స హిస్తుందన్నారు. ఫలితంగా మరణించిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని, సిఎస్సి హెల్త్ టెస్టుల పేరుతో రూ.500 కోట్ల దుర్వినియోగం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రసూతి కానుక వివాహ కానుక రూ.లక్షకు పెంచాలని, కేరళ, తమిళనాడు, పంజాబ్ ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధంగా 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.3000 పెన్షన్ ఇవ్వాలని, కార్మికు కుటుంబాల పిల్లలకు ఉన్నత చదువుల కోసం స్కాలర్షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 20న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఏ రాజు, ఎలకా సోమయ్య, సిహెచ్ ఉప్పలయ్య, పార్వతి, కే బ్రహ్మాచారి ,జి సోములు, లక్ష్మయ్య ,జ్యోతి, రాధా, పద్మ, నాగరాజు, శ్రీశైలం, శివకృష్ణ పాల్గొన్నారు.




# పట్టు భక్తి సాక్ష్యం

- సీతారామల కల్యాణానికి పద్మశాలుల సేవలు
- ఎస్ఎస్ జయరాజుకు ఘన సన్మానం
- సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం
- భద్రాచలంలో భక్తి వైభవం - చేనేత కళాకారుల అంకిత భావం

భద్రాచలం కల్చరర్ ప్రభాతవార్త:



భద్రాచలం ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి, సంప్రదాయం, కళల సమ్మేళనంగా నిలుస్తోంది. ఈ పవిత్ర వేడుకలో భాగంగా పద్మశాలి సంఘానికి చెందిన చేనేత కళాకారులు తమ నైపుణ్యంతో పట్టు వస్త్రాలను తయారు చేసి సీతారాములకు సమర్పించడం విశిష్ట ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సేవా కార్యక్రమాన్ని సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ జయరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆయన నేతృత్వంలో రూపొందించే పట్టు వస్త్రాలను దేవతారాధనలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. ఈ నేపథ్యంలో భద్రాచలం పద్మశాలి సంఘం నాయకులు, కార్యకర్తలు కలిసి ఎస్ఎస్ జయరాజుని ఆదివారం స్థానిక రామదాసు కళాక్షేత్రంలోఘనంగా సన్మానించారు. పొట్టబత్తుల సత్యనారాయణతో పాటు డి వెంకటేశ్వరరావు, వి రమేష్, పి రవీందర్, జి రాజు, ఈ సూరిబాబు తదితరులు పాల్గొని సాలువాతో గౌరవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పద్మశాలి సంఘానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

# ఆదివాసీల దాహార్తి తీరుసున్న గోరింట్ల బ్రదర్స్

**చర్ల, మార్చి 22, ( ప్రభాతవార్త ):**

చత్తీస్‌గఢ్ నుండి ప్రతి ఆదివారం చర్లలో జరిగే వారపు సంతకు వచ్చే ఆదివాసీల దాహం తీర్చి గోరింట్ల బ్రదర్స్ చలివేంద్రం ఏర్పాటు చేసి ఆదివాసీల దాహార్తిని తీరుస్తున్నారు. ఈ మరింత ముందడుగు వేసి 9697 పదవ తరగతి చదివిన మిత్రుల సహకారంతో ఒక వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ ఏర్పాటు చేసి వేసవిలో కూలింగ్ వాటర్ అందిస్తూ ఆదివాసీలు సేవ చేస్తున్నారు. నిత్యం వివిధ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చే వారికి సైతం ఎంతగానో ఉపయోగ పడుతుండటం మండు వేసవిలో చల్లని నీటిని అందిస్తున్న గోరింట్ల వెంకటేశ్వరరావు గోరింట్ల శ్రీనివాసరావులను పలువురు అభినందనలు తెలిపారు.



# రైతులకు ఇబ్బంది లేకుండా సీతారామ లింక్ కాలువలు తోవ్వాలి

**– భూసేకరణ పారదర్శకంగా నిర్వహించి రైతులకు న్యాయం చేయాలి**

**– మండలంలో ఉన్న ప్రతి ఎకరాకి సీతారామ ద్వారా సాగునీరు అందించాలి**

**– మాజీ జెడ్పీటిసి కొనగండ్ల వెంకటరెడ్డి**





**చంద్రుగొండ ప్రభాతవార్త :** రైతులకు ఇబ్బందులు కలగకుండా సీతారామ ప్రాజెక్టు లింకు కాలువలు తోవ్వాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు అధ్యక్షతన పాత్రికేయులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ.... తలాబున గోదారి పారుతుంది.. నీ చేను చెలుక ఎడారి అనే.. పాటను నా చిన్ననాటి నుంచి వింటున్నానని.. అలాంటి స్థితి నుంచి నేడు స్వరాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ స్థితిగతులను మార్చాలనే ఉద్దేశంతో ఈ ప్రాంత రైతులను, ప్రజలను, దృష్టిలో పెట్టుకొని ఓ బృహత్తరమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే గోదావరిపై సీతారామ ప్రాజెక్టు ను నిర్మాణం చేపట్టి ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులకు సాగు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అశ్వరావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు, మండలాలతో పాటు ఇల్లందు, మణుగూరు, నియోజకవర్గాల రైతులకు, ప్రజలకు, సాగు తాగునీరు అందించేందుకు ఈప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కానీ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కాకముందే ఆగ మేఘాల మీద నీటిని ఆంధ్రకు తరలించే ప్రయత్నం చేయగా, ఈ ప్రాంత బిఆర్ఎస్ నాయకులు దీనిని వ్యతిరేకించడంతో ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. తద్వారాన్ని నేడు లింక్ కాలువల ద్వారా ప్రాజెక్టులను, చెరువులను, కుంటలను, నింపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కానీ కాల్వల నిర్మాణం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా జరగాలన్నారు. కొంతమంది రైతులను కాపాడాలనే ఉద్దేశంతో కాలువలను డిజైన్ మార్చాలని చూస్తున్నారని ఆ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. సన్న చిన్న కారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువలు నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే కాలువలు కోసం భూ సేకరణ చట్టం కింద రైతులకు డబ్బులు చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు, జిల్లా నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, మేడ మోహన్ రావు, భూపతి రమేష్, మద్దుకూరు ఉపసర్పంచ్ బడికల శ్రావణ్ కుమార్, తుంగారం ఉప సర్పంచ్ బానోత్ బాలు, నాయకులు ఎన్ సత్యనారాయణ, సూర వెంకటేశ్వర్లు, ఎన్ వాసు, కేలోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, ఉగ్గం శ్రీను, మద్దిరాల చిన్నపిచ్చయ్య, మల్లెం వెంకటేశ్వర్లు, జానకి రాములు, పోశం హనుమంతురావు, ఎండి చోటు, మంద అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పర్యటన

**పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న నాయకుడు**

**కొత్తగూడ మార్చి 22 ప్రభాత వార్త :**

మండలంలో ఎస్. ప్రవీణ్ కుమార్ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



పర్యటనలో మాట్లాడుతూ ఓ ఎస్ డి!!!గా ప్రవీణ్ కుమార్ గతంలో ఈ ప్రాంతంతో తనకు ఉన్న విడదీయలేని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇక్కడి కొండలు, కోనలు ప్రజల జీవనశైలి తనకు ఎంతో ఇష్టమని, గతంలో ఇక్కడ గడిపిన రోజులు మరువలేనివని ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. గురుకులాల అభివృద్ధికి నిరంతరంగా కూచ్చేశానన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా!!!బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ, ప్రజా సమస్యల పై పోరాటమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకం స్థానిక ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, కొత్తగూడ మండల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, పార్టీ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, ఈసం సమ్మయ్య, కల్తీ సురేందర్, వెలుసోజు వెంకట నారాయణచారి, కోనాపురం మాజీ ఎంపీటీసీ లింగన్న, మహేందర్, నరేష్ ఉన్నారు.

## శ్రీవిద్య మరణంపై సీఎం స్పందించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :**

ఇటీవల యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంవల్ల ఆత్మహత్య చేసుకున్న శ్రీవిద్య కుటుంబాన్ని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బానిగండ్లపల్లిలో ఆమె కుటుంబాన్ని కలిసి ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీవిద్య తల్లి మాట్లాడుతూ తోటి సీనియర్స్



వేధింపులు భరించలేక యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంగానే ఆత్మహత్య చేసుకున్నదని వాపోయారు. తనకూతురు ఆత్మహత్యకు కారుకులైన ప్రతీఒక్కరికి చట్టపరంగా శిక్షపడేంత వరకు పోరాటం చేస్తానని నాకు మీ కె.యూ విద్యార్థి సంఘాలు అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా నాబిడ్డకు జరిగినట్టు ఏ బిడ్డకు అన్యాయం జరవద్దని దీనికి కారకులైన యూనివర్సిటీ నిర్లక్ష్యం అధికారులపైన కూడా రాష్ట్ర గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీవిద్యకు జరిగింది ముమ్మాటికి అన్యాయమేనని, దానికి పరోక్షంగా యూనివర్సిటీ నిర్లక్ష్యపు అధికారులే అన్నారు. అనంతరం ఆమెతల్లికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మంద భాస్కర్, బొట్ల మనోహర్, కుమ్మరి శ్రీనాథ్, కడదారపు నవీన్, కన్నూరి నాగరాజ్, లంక రాజగోపాల్, మాచర్ల శరత్చంద్ర, జాడి సోమేష్, మట్టెడ కుమార్, సుమన్ పాల్గొన్నారు.

## శ్రీరామనామాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలి

**– మీ భక్తిశ్రద్ధలు మన హిందూ సంప్రదాయంకు నిదర్శనం**

**– భద్రాచలం దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు వెల్లడి**

**– బియ్యపు గింజలపై శ్రీరామ నామం లిఖించిన తలంబ్రాల అందజేత**

**– కోటిగోటి తలంబ్రాలు సమర్పించిన కోరుకొండ భక్త బృందం**

**భద్రాచలం,ప్రభాతవార్త:** మన హిందూ సంప్రదాయ పద్దతులను, ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు మీరు భక్తిభావంతో







చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని భద్రాచలం దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు అన్నారు. ఆదివారం రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల నుంచికోటిగోటి తలంబ్రాలు, గోటితో ఒలిచిన తలంబ్రాలు, శ్రీరామనామం లిఖించిన తలంబ్రాలను సమర్పించేందుకు వచ్చిన భక్తులనుద్దేంచి ఈవో దామోదర్‌రావు మాట్లాడారు. శ్రీరామ నామాన్ని ప్రతి గ్రామంకు, ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు మీరు చేస్తున్న సేవలు, మీ భక్తిపారవశ్యం ఎంతో విశ్వసనీయత కలిగి ఉందని, రాబోయే తరాలకు సైతం ఈ విధానంను వర్తింపజేయాలని కోరారు. భద్రాద్రి రామానుగ్రహంపై మీపై ఎల్లప్పుడు ఉంటుందన్నారు. స్వామి వారి దర్శనంకు భక్తులు ఎంతో నిష్టతో వస్తుంటారని అలాంటి సంప్రదాయ పద్దతులను మన పిల్లలకు సైతం మనం అందించాలని కోరారు. గోటి తలంబ్రాలను సమర్పించే భక్తులు ఏడాది పొడువును వాటిని ప్రత్యేక పద్దతుల్లో పండించడ, పండిన ధాన్యంను వివిధ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు పంపిణీ చేసి సమీపంలో ఉన్న రామాలయాల్లో ప్రతి నిత్యం పూజలు చేస్తూ వాటిని ఒలిచి, మళ్లీ ఒక చోటకు చేర్చి భద్రాచలంకు కాలినకడను వచ్చి భక్తిప్రపత్తులతో సమర్పిస్తున్న విధానం మన హిందూ సంప్రదాయ విలువలను ప్రపంచానికి చాటి చెబుతుందన్నారు.

**– బియ్యపు గింజలపై శ్రీరామ నామం లిఖించిన తలంబ్రాల అందజేత**

కోటిగోటి తలంబ్రాలు సమర్పించిన కోరుకొండ భక్త బృందం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం హైదరాబాద్‌కు చెందిన చలువాది మల్లివిష్ణు వందన అనే భక్తురాలు బియ్యపు గింజలపై చేతితో శ్రీరామ నామం లిఖించిన తలంబ్రాలను అందజేశారు. ఈ తలంబ్రాలకు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఏఈవో శ్రావణ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో సమర్పించారు. అదేవిధంగా ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన కల్యాణం అప్పారావు ఆధ్వర్యంలో 200 మంది భక్త బృందం భక్తిశ్రద్దలతో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను సమర్పించారు. అదేవిధంగా ఒంగోలు, కాకినాడకు చెందిన శ్రీరామ మండలి భక్త బృందాలు సైతం గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను స్వామి వారికి సమర్పించారు. ఈ తలంబ్రాలను శ్రీరామనవమిని పురస్కరించుకొని నిర్వహించే జరిగే కల్యాణంలో ఉపయోగించాలని కోరారు.

## పీడీఎస్‌యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :**

భారత జాతీయోద్యమ వీరులైన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా ఈనెల23 నుండి 30వ తేదీవరకు స్మారక వారోత్సవాలను ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం పి.డి.ఎస్.యు వరంగల్, హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ కాకతీయ యూనివర్సిటీ మొదటిగేటు నుండి రెండవగేటు వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ షాహిద్ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట తెగువను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థి, యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం, సామ్రాజ్యవాద కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, యూనివర్సిటీ నాయకులు వంశీ, అశోక్‌నాయక్, అనిల్, అరుణ్, వీరన్న, మాన్‌సింగ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రాచలం ఐటీడీఏలో నేడు గిరిజన దర్బార్

**– తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి**

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని కోరారు. అలాగే యూనిట్ అధికారులు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా భద్రాచలం తహసీల్దారు కాఆర్యలయంలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ తమ వినతిపత్రాలను ఉదయం గం. 10:30 ని. ల నుంచి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.

## గ్రామాభివృద్ధికి మరింత ఊతం..

**గీసుగొండ, మార్చి 22 ప్రభాతవార్త.**

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సౌజన్యంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన మూడు నూతన సీసీ రోడ్లను శాయంపేట గ్రామంలో శుభారంభం చేశారు.

# స్వామివారి ఆలయంలో ఘనంగా నవగ్రహహోమం



**ఏర్రుపాలెం, మార్చి 22: ప్రభాతవార్త:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య క్షేత్రంలో వసంత నవ రాత్రి బ్రహ్మోత్సవములలో భాగంగా ఘనంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఆదివారం నవగ్రహ హోమం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి సుప్రభాత సేవ,ప్రాత:కాల అర్చనలు, అనుష్టాన ములు,మండ పారాధనలతో పాటు నవగ్రహ హోమము నిర్వహించారు.గోశాల వద్ద ఘనంగా గోపూజ నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.5 గంటల నుండి హంసవాహనంపై స్వామివారు ఉభయ దేవరులై అలివేలుమంగ పద్మావతి సమేతుడై గిరిప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహ ణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,వ్యవస్థాప క ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ, ప్రధాన అర్చ కులు ఉప్పల శ్రీనివాస శర్మ,ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ,మా ర్తి వెంకటరమణ, అర్చకులు రాజీవ్ శర్మ, రఘురామ కృష్ణశాస్త్రి, చక్రధర్,వేదపండితులు రామదాసి విజయకృష్ణ, వెంపటి సాయి అభిలాష్ శర్మ,సీనియర్ అసిస్టెంట్ దండ సోమయ్య, అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.




# వైద్యులు విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**- డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ..**

**- మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**మధిర, మార్చి22 ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలలోవిధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించే వైద్యులు సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాళ్ల బండి రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని క్రికెట్ పోటీలు ప్రారంభం

**బోనకల్, ప్రభాతవార్త :** మధిర వైరా నియోజకవర్గ పరిధిలోని గంపలగూడెం వత్సవాయి



మండలాల కబడ్డీ క్రికెట్ పోటీలను ఈరోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటకూర వెంకటేశ్వరరావు చిన్న కేసి పెద్ద వెంకయ్య గ్రామ పెద్దలు కలిసి క్రికెట్ లీగ్ మ్యాచ్లను ప్రారంభించడం జరిగింది రాపల్లి వర్సెస్ బోనకల్ నిర్వహించగా రాపల్లి వారి గెలుపొందడం జరిగింది రేపు ఎల్లుండితో లీగ్ మ్యాచ్లు కూడా అయిపోతాయి క్రీడాకారులు గమనించాలని గ్రామ పెద్దలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందుల పాపారావు వేల్పుల రమేష్ నర్సింగుల నరేష్ మంద వరప్రసాద్ వేల్పుల అనిల్ మరీదు చిన్న ముత్యాలు మరీదు వేణు షేక్ నాగుల్ మీరా మంద సైదులు గుడిద రామారావు గుడిది రాము కాలసాని అయితం రాజు మరీదు వేణు మరీదువెంకన్న మరీదు రామకృష్ణ సిరిగిరి ఇస్తారు మొండితోక జమలయ్య మొండితోక ఆదాం వేల్పుల సురేష్ చింతపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూలును సందర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క







**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీ ్మపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆదివారం పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను స్వయంగా సందర్శించి పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు, గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జూనియర్ హాస్టల్, జూనియర్ మరియు సీనియర్ అకాడమిక్ భవనాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అలాగే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాన్ని కూడా సమగ్రంగా పరిశీలించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల నిర్మాణానికి చేసే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించిన ఆయన, ఈ పాఠశాలలు కేవలం భవనాలు మాత్రమే కాకుండా రేపటి తరాలను తీర్చిదిద్దే దార్శనిక దేవాలయాలుగా నిలవాలని పేర్కొన్నారు.

# మధిర పర్యటనలో భాగంగా గోకినేపల్లిలో నాయకులతో భట్టి విక్రమార్క భేటీ

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు నివాసంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. స్థానిక సమస్యలు, ప్రజల సమస్యల పరిష్కారంపై నాయకులతో అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం మధిర పర్యటనకు భట్టి విక్రమార్క వెళ్లారు.

# కోల్డ్ స్టోరేజ్ బాధిత రైతులకు న్యాయం చేయాలి

**- బీమా సొమ్ముతోపాటు ప్రభుత్వం పరిహారం అందించాలి**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**



**మధిర మార్చి 22 ప్రభాతవార్త :** మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ లో ఉన్న సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మిర్చి రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక నాయకులు మందా సైదులు పడికంటిమురళి మందడపు ఉపేంద్రరావ్ లతో కలిసి కోల్డ్ స్టోరేజ్ ప్రమాద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయనను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి అప్పులు చేసి రైతులు పండించిన పంటను కోల్డ్ స్టోరేజ్ లో భద్రపరుచుకున్నారని అన్నారు. మార్కెట్లో పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పోవడంతో కోల్డ్ స్టోరేజీలో నే మిర్చి పంటను దాచుకున్న రైతులు అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నదని అన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా డిప్యూటీ సీఎం స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని కోరారు.

# నేడు ధ్వజపటమండల లేఖనం

**- రామయ్యకు సార్వభౌమ వాహన సేవ**

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ధ్వజపట మండల లేఖనం నిర్వహించనున్నారు. స్థానిక జీయర్‌మఠంలో గరుత్మంతుని చిత్రంను లిఖించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అలాగే రామాలయంలోని యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం భద్రాద్రి రామయ్య సార్వభౌమ వాహనంపై తిరువీధి సేవ నిర్వహిస్తారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్...**

**కొత్తగూడెం, మార్చి 22 ప్రభాతవార్త:** కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.





## కరాటే అసోసియేషన్ అఫ్లికేషన్ సర్టిఫికెట్ అందుకున్న "ఇంద్రాల"

**కొత్తగూడెం టౌన్, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ కరాటే అసోసియేషన్ నిర్వహించిన సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరాటే అసోసియేషన్ నుంచి జనరల్ సెక్రెటరీ ఇంద్రాల శ్రీధర్, ప్రెసిడెంట్ జి శ్రీనివాస్ రావులు పాల్గొని జిల్లా కరాటే అసోసియేషన్ అఫ్లికేషన్ సర్టిఫికెట్ స్టేట్ కరాటే అసోసియేషన్ సెక్రెటరీ, ట్రెజరర్ ద్వారా ఆదివారం అందుకున్నారు. ఈ సమావేశం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో తెలంగాణ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించి వివిధ జిల్లాలకు గుర్తింపు పత్రాలను అందించారు.




## జిల్లా గ్రంథాలయానికి కూలర్ విరాళం

**పాల్వంచ టౌన్, మార్చి 22, ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు ఎండలో పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కేకే వర్ధన రావు,ఆయన సతీమణి సుశీల దేవి (మహిళా కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకురాలు) గ్రంథాలయానికి సుమారు రూ.9 వేల విలువైన కూలర్‌ను విరాళంగా అందజేశారు.విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకునేందుకు ఈ కూలర్ ఉపయోగపడుతుందని వారు తెలిపారు.దాతల ఉదారతను జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అభినందించారు.ఇలాంటి దాతలు ముందుకు రావడం వల్ల నిరుపేద,మధ్యతరగతి విద్యార్థులు మెరుగైన వాతావరణంలో చదివి ఉన్నత స్థానాలకు ఎదగగలరని అన్నారు.ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు జి.మణిమృదుల దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా వసంత నవరాత్రోత్సవాలు

**పాల్వంచ టౌన్, మార్చి 22, ప్రభాతవార్త:** కేశవాపురంజగన్నాధపురం ప్రాంతంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో వసంత నవరాత్రోత్సవాల సందర్భంగా నాలుగో రోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం సుప్రభాతసేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో శ్రీచక్రార్చన, చండీపారాయణం,పాశుపత మృత్యుంజయ హోమం నిర్వహించారు.మధ్యాహ్నం లక్షకుసుమార్చన,లలితా సహస్రనామ హవనం నిర్వహించగా,రాత్రి నీరాజనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి రజనీకుమారి,చైర్మన్ నాగేశ్వరరావు,ధర్మకర్త,అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



## నవోదయలో "సాయి ఎక్సలెంట్"
## పాఠశాల ఆణిముత్యాలు

**- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు**





**జూలూరుపాడు, మార్చి 22 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే జాతీయ స్థాయిలో అద్భుతాలు సాధించవచ్చని జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను సాయి ఎక్సలెంట్ పాఠశాలకు చెందిన ఎస్. నిస్సీ షారోన్, బీ. విష్ణు లు ఉత్తమ ప్రతిభ కనబరిచి 6వ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యారు. విద్యార్థులు సీటు సాధించడానికి సాయి ఎక్సలెంట్ పాఠశాల ఉపాధ్యాయుల కృషి చాలా గొప్పదని చెప్పొచ్చు. గ్రామీణ ప్రాంతంలో కూడా విద్యార్థులను ప్రతిభవంతులను చేసి ఆణిముత్యాలను వెలికి తీయడంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలకే సాధ్యమనడంలో సందేహం ఏమీ లేదని నిరూపించుకున్నారు. విద్యార్థులు నవోదయలో సీటు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ప్రతి విద్యా సంవత్సరంలో కూడా నవోదయ, ఏకలవ్య, మోడల్ స్కూల్, గురుకులాలలో సీట్లు సాధించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన అందించడం జరుగుతుందన్నారు. పల్లె పల్లెకు పట్టణ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూలూరుపాడు, చండ్రుగొండ, సుజాతనగర్ మండలాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# రోడ్డెక్కిన పోలీసులు...

**- ప్రత్యేక డ్రైవ్‌తో వాహనదారులకు అవగాహన**
**- సరైన పత్రాలు లేకపోతే జరిమానా తప్పదు**
**- ఎస్పీ ఆదేశాలతో పట్టణంలో విస్తృత తనిఖీలు**


ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సిఐలు కరుణాకర్, వెంకటేశ్వర్లు


పత్రాలు తనిఖీ చేస్తున్న కరుణాకర్

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 22 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కొత్తగూడెం పట్టణంలో పోలీసులు ఆదివారము ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ ఆదినారాయణ సూచనలతో సిఐ కరుణాకర్, ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని సీట్ బెల్ట్ నంబర్ ప్లేట్లు హెల్మెట్ బండికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన ప్రయాణం చేయాలంటూ అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని నంబర్ ప్లేట్ సరిగా ఉండాలని సూచించారు. కారు సీటు బెల్టు పెట్టుకొని నడపాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా సీటు బెల్టు నెంబర్ ప్లేట్లు హెల్మెట్ లేని వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానాలు విధించారు. గతంలో ఉన్న పెండింగ్ చలానాలను గుర్తించి వాహనదారులతో కట్టించారు. ఇటీవల నంబర్ ప్లేట్లు రెండు వాహనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించామని ఈసారి ఫైన్ లు మాత్రమే విధించామని మరల పట్టుబడితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి ప్రమాదాల నివారణకు పాటుపడాలని కోరారు. వన్ టౌన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో, పరిధిలోని రామవరంలో, 3 టౌన్ పరిధిలోని సూపర్ బజార్ సెంటర్లో ఈ తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో ఎస్సైలు రమణారెడ్డి, విజయ, రాకేష్, రవి, రమాదేవి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారుల శ్రేయస్సు కోసం వారు సురక్షి త ప్రయాణం చేయాలని ఉద్దేశంతో పోలీసులు చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవర్ను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. మీరు ఇంటి నుంచి బయటికి వచ్చే సమయంలో మీకోసం ఓ కుటుంబం ఎదురుచూస్తుందని విషయాన్ని గమనించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఓ మిత్రుడిలా పోలీసులు సూచించడంతోపాటు తప్పు చేసిన వారికి ఫైన్లు విధిస్తే మరల ఆ తప్పు చేసిన ఉద్దేశంతో ఈ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించడంతో జిల్లా ఎస్పీ డిఎస్పీ లకు పట్టణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.






# ఖమ్మంలో "ఐసీఏఐ" శాఖ ప్రారంభం

## - నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ఖమ్మం మార్చి 22, ప్రభాతవార్త:**

ఖమ్మంలో ఐసీఏఐ శాఖ ఏర్పాటు కావడం ఇక్కడి చార్టర్డ్ అకౌంటెంట్లకు, విద్యార్థులకు వరం లాంటిదని సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఏ శ్రీధర్ ముప్పాళ అన్నారు.చార్టర్డ్ అకౌంట్స్ ఎస్ ఐ ఆర్ సి ఖమ్మం బ్రాంచ్ ప్రారంభోత్సవ వేదికలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సి ఎ శ్రీధర్ ముప్పాళ మాట్లాడుతూ.. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ఈ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.స్థానిక సీఏ విద్యార్థులకు మెరుగైన శిక్షణ వనరులు కల్పించడమే




తమ ప్రాథమిక లక్ష్యమని నూతన చైర్మన్ సీఏ శివ రామకృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ప్రకటించారు.దేశవ్యాప్తంగా అకౌంటింగ్ రంగంలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా తన నూతన శాఖను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా 202627 సంవత్సరానికి గానూ నూతనంగా ఎన్నికైన



మేనేజింగ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.

**- నూతన కార్యవర్గ వివరాలు:**

ఖమ్మం శాఖ ప్రథమ చైర్మన్‌గా సీఏ కె. శివ రామకృష్ణ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.వైస్ చైర్మన్: సీఏ పి. మంద కృష్ణసెక్రటరీ (కార్యదర్శి): సీఏ పి. మురళీ కృష్ణ ప్రసాద్, ట్రెజరర్ (కోశాధికారి): సీఏ ఎం.ఎన్.ఎస్. కార్తీక్ రెడ్డిసికాసా చైర్మన్: సీఏ ఇ. లక్ష్మి తేజస్వి, సభ్యులు: సీఏ ఎస్.వి. సందీప్, కార్యక్రమానికి ఎస్ఐఆర్సీ చైర్మన్ సీఏ సుబ్బారావు ముప్పాళ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఎస్ఐఆర్సీ వైస్ చైర్మన్ సీఏ సునీల్ కుమార్ మండవ, ఎస్ఐఆర్సీ సభ్యులు సీఏ భాను నారాయణ రావు వై.వి.,యర్రా తిరుపతయ్య ప్రత్యేక అతిథులుగా పాల్గొని నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు.భారీగా తరలివచ్చిన సీఏలు:ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఖమ్మం పట్టణంతో పాటు కొత్తగూడెం, మిర్యాలగూడెం, సూర్యాపేట ప్రాంతాలకు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్లు భారీగా తరలివచ్చారు.




# పద్మశాలీలు విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలి..

## - తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి..

***గాంధీచౌక్,ప్రభాతవార్త,మార్చి 22:*** పద్మ శాలీలు విద్యా,విద్యా ఉపాధి తో పాటు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ప్రాంత పద్మ శాలి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి



పిలుపునిచ్చారు.పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు . ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది . నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను , యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం , మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి , కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ , నాగేశ్వరరావు , అప్పారావు , పారుపల్లి సత్యనారాయణ , దేవరశెట్టి సత్యనారాయణ , ముసునూరు రామారావు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు .

# వేడుకగా నామ పద్యాలునిత్య సత్యాలు పుస్తకావిష్కరణ

## - పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ తాతా మధు, మువ్వా శ్రీనివాసరావు

**ఖమ్మం కల్చరల్,ప్రభాతవార్త, మార్చి 22:**

జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం ప్రముఖ సాహితీవేత్త నామ రామారావు రచించిన నామా పద్యాలు నిత్య సత్యాలు సాహితీ సంకలనాన్ని వేడుకగా ఆవిష్కరించారు.ప్రముఖ సాహితీవేత్త, ఫేమా కన్వీనర్, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. తొలుత మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ రచయిత నామ రామారావు సరికొత్త ఆలోచనలతో ఈ సాహితీ సంకల్నాన్ని రచించడం జరిగింది అన్నారు. గ్రామీణ ప్రాంతంలో సరస్వతీ విద్యాలయాన్ని నెలకొల్పి విద్యార్థి లోకాన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దిన నామ రామారావు సాహితీవేత్తగా సమాజంలో నూతన సాహితీ ఆవిష్కరణలు చేస్తుండడం స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ తాతా మధు చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని మారుస్తుందని తెలిపారు. అనాదికాలంగా తెలుగు సాహితీ ప్రక్రియలలో పద్యాలకు విశిష్ట స్థానం ఉందని తెలిపారు. సమాజంలోని జాడ్యాలను




రూపుమాపడానికి నూతన ఆలోచనలు పెంపొందడానికి యోగి వేమన పద్యాలు , సుమతి శతకం, జాషువా , పురాణాలలోని పద్యాలు మనందరినీ ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. రచయిత నామ రామారావు గురువుగా తమ శిష్యులను ఉన్నత స్థాయిలో నిలిచేలా అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. విద్యార్థి లోకానికి స్ఫూర్తినిచ్చిన నామ రామారావు రచయితగా తన పద్యాలతో సంకలనాన్ని రూపొందించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలోసాహితీవేత్తలు పొత్తూరి సీతారామారావు, డాక్టర్ పోతగాని సత్యనారాయణ, కొండ్రు బ్రహ్మం, పాలపర్తి హవీల, కోటగిరి వెంకట నరసయ్య, జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పుస్తక రచయిత నామ రామారావు మాట్లాడుతూ నిత్య సత్యాలను తాను పద్యాల రూపంలో సంకలనాన్ని రూపొందించానని తెలిపారు. ఈ పుస్తకావిష్కరణకు అతిథులతోపాటు తన పూర్వ విద్యార్థులు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ గురువు నామ రామారావు తో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని సభలో తెలియజేశారు.

# సంఖ్యల బడ్జెట్ కాదు... మాది ప్రజా బడ్జెట్

**ఖమ్మం మార్చి 22, ప్రభాతవార్త:** మాది పీపుల్స్ బడ్జెట్. సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కాంగ్రెస్ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఇల్లు ఎక్కడ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు.కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు.యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకుఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం అన్నారు.పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాంఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం అని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం అన్నారు.రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం తెలిపారు.విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు.హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి



కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందుతున్నారు అని అన్నారు.విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, కాపా మురళి కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మూడుముంతల గంగరాజు యాదవ్,పగడాల మంజుల, బుక్క కృష్ణవేణి,కిలారి అనిల్ కుమార్, గాదెల ఝాన్సీ,శ్రీలత, కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిగా జీవితం అసాధ్యునిగా ప్రయాణం

- పార్టీ బలోపితమే లక్ష్యంగా నిరంతర శ్రమ

- ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా పోరాటం





**పినపాక, ప్రభాతవార్త, మార్చి 22:**

ధూళిపూడి శివప్రసాద్ మండలంలో ఈ పేరు తెలియని వారెవ్వారు ఉండారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఏవ్వరికి ఏ కష్టం వచ్చినా తన గడప తడితే నేనున్నానంటూ అభయం ఇస్తూ ఏ సహాయానికైనా వెనకడుగు వేయని నాయకుడు అయన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ కులమతాలకు రాజకీయాలకు అతీతంగా ఉంటూ ప్రజల గొంతుకుగా మారి వారి సమస్యల పట్ల గళంవెత్తిన నాయకుడు దూళిపూడి. రాజకీయ నాయకుడు అంటే కేవలం ప్రత్యర్థులపై ఎత్తులు వేసేవాడు కాదు జనానికి ఏ కష్టం వచ్చినా తను ముందుండి నడిపించేవాడు నాయకుడు అనే ఉదాహరణకు అయనే నిదర్శనం. కొమరం భీమ్ స్ఫూర్తితో ప్రజ సమస్యలను తన సమస్యగా వారి ప్రతి కష్టంలో తోడుగా నిలుస్తున్న నాయకుడు దూళిపూడి.

### - మానవసేవే - మాధవ సేవా

భారతీయ జనతా పార్టీ అంటే దేశం శ్రేయస్సు కోరే పార్టీ, దేశ గొప్పదాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పే పార్టీ, ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు కుల, మత బేధాలు లేకుండా దేశ ప్రజలంతా కలిసి మెలిసి ఉండడాన్ని ఆదర్శంగా తీసుకొని ధూళిపుడి శివప్రసాద్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ స్థానిక ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన వంతు సహాయం చేస్తున్నందుకు గాను క్రైస్తవ మత పెద్దలు సైతం తన సేవలు గుర్తించి సత్కరించడం జరిగింది.

### - పార్టీ అభివృద్ధికి తన వంతు సేవాలు




భారతీయ జనతా పార్టీలో గత 8 సంవత్సరాలుగా ఉంటూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల కష్టసుఖాలను పంచుకుంటూ మండలంలో ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ జెండా ఎగరేయడానికి తన వంతు కృషి చేస్తున్నారు. మండలంలో గోవధ నిషేధానికి వ్యతిరేకంగా గోవులను వధించడానికి అక్రమంగా తరలిస్తున్న ముఠాను పట్టుకోవడమే కాకుండా గోరక్షకులకు ధన్నుగా నిలిచి అక్రమంగా తరలిస్తున్న గోవులను కార్యకర్తలతో కలిసి రక్షి ంచేవారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, సీనియర్ నాయకులకు విధేయుడిగా ఉంటూ, పార్టీ పెద్దల మన్ననలు పొందుతూ, పార్టీ అభివృద్ధిలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిరంతరం పార్టీ కోసం, ప్రజా సమస్యల పరిస్కారం కోసం పోరాటం చేస్తూ చురుకైన పాత్ర పోషించి పినపాక గడ్డపైన కాషాయ జెండా పాతారు. పార్టీ సభ్యత్వాలు పెంచి నేనున్నానంటూ కార్యకర్తలకు ధైర్యం నింపి, వాళ్ల వెన్నంటే ఉండి పార్టీని ముందుకు తీసుకుపోతున్నారు. భవిష్యత్తులో బిజెపి పార్టీ సభ్యత్వంలో అత్యధిక సంఖ్యలో పెంచడమే కాకుండా స్థానిక మండల నియోజకవర్గ స్థాయిలో పార్టీ అభివృద్ధికి చేయడమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను పారదర్శకంగా పేదలకు అందేలా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. కులం మతం అనే తేడా లేకుండా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తూ, భారత్ మాతాకీ జై అనే నినాదంతో మరింత ఉత్సాహంతో పని చేస్తానని అయన చెప్తున్నారు.




# మరో మైలురాయిని చేరుకున్న తోకల రమేష్

– ఉగాది స్వర్ణనంది పురస్కారం ప్రముఖ కోలాటం మాస్టర్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 22:** మల్లెలమడుగు గ్రామానికి




చెందిన ప్రముఖ కోలాటం మాస్టర్, కవి, గాయకుడు మరియు ఐటీసీ ఉద్యోగితోకల రమేష్ ఇటీవల తిరుపతి లో జరిగిన కార్యక్రమంలో జాతీయ సేవారత్న పురస్కారం అందుకున్న విషయం విదితమే. ఈ కోలాటం మాస్టర్ తన జీవన ప్రగతిలో ఆదివారం మరో మైలురాయిని చేరుకున్నారు. ఆదివారం ఖమ్మంలోని రామాలయ ప్రాంగణంలోని రామగిరి ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా నిర్వహించిన ఉగాది స్వర్ణ నంది పురస్కారాల వేడుకలో ప్రతిష్టాత్మక "స్వర్ణ నంది ఉగాది పురస్కారం" అందుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖ దర్శకులు, రచయిత, నటులు, ఎన్. కాంతేశ్వరరావు, సినీ రచయిత కోమాకుల సీతారాములు, ఉత్తమ కవిరత్న తోటమళ్ళ సురేష్ బాబు, ఈటీవీ పాడుతా తీయగా న్యాయ నిర్ణేత రాజబాబు ఆయనను సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వర్ణ నంది జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ, స్వయంకృషితో ఎదిగిన రమేష్ ఈరోజు తన రచనలు, జానపద కోలాటం ద్వారా సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, ఐటీసీ ఉద్యోగిగా సామాజిక సేవలను అందిస్తూ, ప్రముఖ జానపద కోలాటం మాస్టర్ గా గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరాలకు వీటిని పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తోకల రమేష్ మాట్లాడుతూ, ఈ అవార్డు నా గురువులకు, ఐటీసీ వారికి అంకితమని నా గ్రామం, నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా కళాసాహిత్య, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని సంకల్పిస్తానని తెలిపారు. స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకోవడం ద్వారా తోకల రమేష్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు, తోటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు కురవిళ్ల ప్రవీణ్, బలగం ఫేమ్ కుర్తానందం, గౌరవ అధ్యక్షులు డాక్టర్ పాలకుర్తి కృష్ణ, కన్వీనర్ ప్రముఖ కమెడియన్ మొగిలి గుణకర్, కో కన్వీనర్ సినీ నటులు నాగ సాయి, డైరెక్టర్ రవి తోప్, గాయకులు పాల్గొన్నారు.

## కిరణ్ కుటుంబానికి ఆర్థికసాయం అందించిన ఎలక్ట్రీషియన్స్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 22:**

మొండికుంట గ్రామానికి చెందిన సంగు కిరణ్ కుమార్ అనే యువకుడు మార్చి 14 న బ్రెయిన్ డెడ్ తో మృతి చెందాడు. వృత్తిపరంగా కిరణ్ కుమార్ ఎలక్ట్రిషన్ పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునే వాడు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోవటంతో ఆ నిరుపేద కిరణ్ కుటుంబసభ్యులకు తోటి లోకల్ ఎలక్ట్రిషన్స్ అందరూ కలిసి 25500 రూపాయలు దశదిన కర్మల నిమిత్తం అందచేశారు. ఈ కార్యక్రమంలో లోకల్ ఎలక్ట్రీషియన్స్ పులసాని సత్యనారాయణ, జీడిపెల్లి సత్తిరెడ్డి, కమటం



నాగరాజు, ఉపేందర్, చంద్రశేఖర్, ప్రభాకర్, కొమ్ము మల్లయ్య, మామిడి శ్రీను, సీతారామయ్య, చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

- మణుగూరు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:**

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. మణుగూరు మండలంలోని గుట్టమల్లారం రైతు వేదికలో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్ర్మమ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే జరగనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా మణుగూరు రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విక్షి ంచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతు సంఘ నాయకులు, రైతులు అందరు సంతోషంగా గ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల , పట్టణ నాయకులు కూచిపూడి బాబు సర్పంచులు కారం పూజిత, తిర్లాపురం పాయం చిట్టెమ్మ, పాల్వంచ




రాములు, జగిడి ప్రసాద్, వైస్ సర్పంచలు కొమరం మధు కిరణ్ , గాండ్ల సురేష్, గోరట్ల కనకయ్య, వార్డ్ సభ్యులు ఊకే కృష్ణవేణి, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, జిల్లా మహిళా సభ్యులు వరలక్ష్మి ్మ, ఆవుల సర్వేషరావు సీనియర్ నాయకులు, జి వి, పాలమూరి రాజు, ఎనిక బాలకృష్ణ, బత్తుల శ్రీను, కొంగ్రెస్ కరకర్తలు, రైతు సోదర సోదిరిమనులు ఈరెల్లి కోటయ్య, అంచుమల్ల నరసింహారావు, ఆముదల శ్యామల, సుజాత ఊకే వీరయ్య మణుగూరు మండల వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం

– మణుగూరు మండల బీఆర్ ఎస్ ఎస్సీ, ఎస్టీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి22:** రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మణుగూరు మండల ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు అన్నారు. ఆదివారం వారు మణుగూరు మండలం గుట్టమాల్లారం గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ వైఫల్యాలను వెల్లడించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 11,783 కోట్లు రూ. 7,937 కోట్లు కేటాయించామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఈ నిధులు గూడాలు, తండాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సరైన విధంగా వినియోగం కాలేదని ఆరోపించారు. త్రాగునీరు, విద్యుత్, గిరిజన హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్కాలర్‌షిప్‌లు, విద్య మరియు వైద్య సదుపాయాలు గ్రౌండ్ లెవెల్ లో అమలు కాకపోవడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. హరిజన, గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరుగుతోందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సరైన విధంగా అమలు కాకపోవడం వల్ల యువత భవిష్యత్‌పై




ప్రతికూల ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పేరుతో కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీలకు తీరని నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ డిస్ట్రిక్ట్ లీడర్ వట్టం రాంబాబు, సకిని బాబురావు, వేర్పుల సురేష్, గుంటక ఏశావు, మందారి సతీష్ బూర్గుల సంజీవరావు, సుభారి వెంకన్న, పొడుతూరి విక్రం, మోకాళ్ళ జగదీష్, వేల్పుల శంకర్, సర్ప వంశీ, దేగల శశికుమార్, వావిలాల నరసన్న పాల్గొన్నారు.

# గ్రామాలలో స్థాయికి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు...

**- ధనార్జనే ప్రధాన-లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం..**

**- పై అధికారుల పర్యవేక్షణ కరువు...**




**టేకులపల్లి మార్చి 22 ప్రభాతవార్త :** టేకులపల్లి మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రజలకు అత్యవసర చికిత్స అందించవలసిన ఆర్ఎంపీ డాక్టర్లు కొందరు తమ స్థాయికి మించి ధనార్జనే లక్ష ్యంగా ఎంబిబిఎస్ డాక్టర్ల అవతారం ఎత్తి అన్ని వైద్యాలు తామే చేస్తున్నారు ఈ మధ్యకాలంలో కొంతమందికి వైద్యం వికటించి దురద కిడ్నీలు పాడవడం లాంటి అనేక సమస్యలు తలెత్తిన వారి వంటి లోని సమస్యగా చూస్తున్నారు తప్ప ఆర్ఎంపీలను ఆశ్రయించి వాటితో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించలేని స్థితిలో అమాయక సామాన్య గిరిజన ప్రాంత ప్రజలు ఉన్నారు వీటిని ఆసరాగా చేసుకుని పదవ తరగతి చదువుకొని ప్రతి ఒక్కరూ ఆర్ఎంపీ డాక్టర్లు అవతారం ఎక్కుతున్నారు పర్యవేక్షి ంచాల్సిన పై స్థాయి అధికారులు సంవత్సరానికి ఒకసారి నామమాత్రంగా విచ్చేసి వారు ఇచ్చే కమిషన్ కి కక్కుర్తి పడి అంత షరా మామూలు షరా మామూలు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ప్రజల ప్రాణాలు చెలగాటం ఆడుతున్న కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లను పై స్థాయి అధికారులు పర్యవేక్షి ంచి వారి బారి నుండి ప్రజల ప్రాణాలకు కాపాడాల్సిందిగా మండల ప్రజలు పలువురు వాపోతున్నారు.

**- డిఎంహెచ్ఓ వివరణ:**

డిఎంహెచ్ఓ వివరణ కోసం వార్తా విలేకరి పలుమార్లు మొబైల్ ఫోన్లో వివరణ కోసం సంప్రదించాలని ఫోన్ చేయగా వారు స్పందించలేదు.

# ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓసిలలో పర్యటించిన డైరెక్టర్(పి.పి)

**ఇల్లందు అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త :** సింగరేణి డైరెక్టర్ (పి. పి.) కే వెంకటేశ్వర్లు, ఈ రోజు ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఓ.సి. లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు కే.ఓ.సి. వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. ప్రాజెక్టులో జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను, భద్రతా చర్యలు, యంత్రాల పనితీరు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పనులను నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాలని అలాగే జి.యం వి.కృష్ణయ్యకి తెలియజేసినారు. అంతేకాక బొగ్గు నాణ్యత సామర్థం పెంచే జి.13 బొగ్గు ఉత్పత్తి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు, పి.ఓ జే.కే.ఓ.సి జాకీర్ హుస్సేన్, డి.జి.యం (సివిల్) రవి కుమార్, డి.జి.యం.



(ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్, కే.ఓ.సి మేనేజర్ శ్రీనివాస రావు, క్వాలిటీ మేనేజర్ రామదాసు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులుమరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం రూ.15 లక్షల నిధులు...

- పూర్వ వైభవం కోసం ఎమ్మెల్యే కూనంనేని నిరంతర కృషి
- బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయం అంబేద్కర్ ఆశయ సాధనలో ఐక్యమత్యంతో ముందుకు సాగాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, మార్చి 22 ప్రభాతవార్త:** అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం కోసం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విశేషంగా కృషి చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నూతన అధ్యక్షులు మందా హనుమంతు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన తొలి సమావేశానికి ఆయనతోపాటు కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాసాబీర్ పాషా మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే కూనంనేని ఇప్పటికే రూ. 15 లక్షల నిధులను మంజూరు చేశారని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి దీనిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బహుజన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. సామాజిక చైతన్యం, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ నాయకులు కూనపాటి శ్రీనివాస్, మద్దెల శివ కుమార్, సలిగంటి శ్రీనివాస్, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, కంచర్ల జమలయ్య, కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు మధుసూదన్, చిన్ని, పీక కృష్ణ, గుండా రమేష్, పాల్, భూపేష్, మహిళా సభ్యులు కనుకుంట్ల రాములమ్మ, కరీష రత్నకుమారి, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురంలో వైభవంగా పెద్దమ్మ తల్లి కొలుపు

**- ఊరేగింపులో భారీగా పాల్గొన్న గ్రామస్తులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 22:** ఆదివాసీ నాయక పోడుల కుల దేవత పెద్దమ్మతల్లి కొలుపు కార్యక్రమాన్ని మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధల వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాగిన పెద్దమ్మ తల్లి కొలుపు కార్యక్రమం ఆదివారం కొండాలు తొక్కటతో ముగిసింది. శనివారం సాయంత్రం భారీ భక్త జన సందోహం నడుమ గ్రామ ప్రధాన వీధుల్లో సరువుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడు కుల పూజారులు తమ సంస్కృతి, సాంప్రదాయ, ఆచారాలతో గణాసారులు, దేవర బాలల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోతురాజు శిరస్సును జలధిలో కలిపి స్నానాలను ఆచరించిన అనంతరం రాజుకి, పెద్దమ్మ తల్లికి గ్రామ పేరంటాళ్ల నడుమ లేళ్ళ సత్యనారాయణ రెడ్డి, కమలమ్మ దంపతుల కుమారులు లేళ్ళ అప్పిరెడ్డి, నాగిరెడ్డి దంపతులచే అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం రాజు, పెద్దమ్మతల్లి, పోతురాజు బోనాలతో పూజారులు, గణ బాలలు, దేవర బాలలు, యువకులు, మహిళలు (కొండాలు తొక్కి) అగ్నిగుండంలోనీ నిప్పులపై నడచి, అగ్ని పునీతమై తమ దేవతలపై ఉన్న భక్తిని చాటుకున్నారు. ఆదివాసీల సాంప్రదాయాల ప్రకారం దేవతలకు కొలుపు చేయడం ద్వారా గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండడంతో అతివృష్టి, అనావృష్టి నుండి దేవత కాపాడుతుందని ఆదివాసీల విశ్వాసం. పెద్దమ్మ తల్లి కొలుపు ప్రత్యేక పూజా కార్యక్రమాలకు గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పద్మశాలి సేవా అవార్డు అందుకున్న గోచికొండ శ్రీదేవి

**ఇల్లందుఅర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:**




రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన పద్మశాలి ఉగాది పురస్కారాలలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి పద్మశాలి సేవా అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మహిళా చేతుల మీదుగా అందజేశారు.రాజకీయ, సామాజిక రంగాల్లో శ్రీదేవి చురుకైన పాత్ర పోషిస్తూ సేవలు అందిస్తున్నందుకు గాను ఈ పురస్కారం లభించినట్లు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు.గోచికొండ శ్రీదేవి ఈ గౌరవాన్ని అందుకోవడం పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, ఇల్లందు పద్మశాలి సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**- ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోతు కృష్ణ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 22:**



గత ఎన్నికల్లో వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు పథకం అమలు కాలేదని అన్నారు. మార్చి 24,25 తేదీల్లో కామారెడ్డిలో జరుగే ఏఐపీకేఎంఎస్ తెలంగాణ ప్రథమ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో రాజశేఖర్.అధ్యక్షతన ఉపాధి హామీ కూలీలతో ఆదివారం సమావేశం జరిగింది. అనంతరం సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేద కూలీల కుటుంబాలకు పని పనితో పాటు కనీస వేతనాన్ని కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. వ్యవసాయ కూలీలను గుర్తించి నెలకు 12 వేలు వెంటనే చెల్లించాలని, కూలీలు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎలాంటి కొలతలు లేకుండా, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, బైరు వెంకన్న, జమలయ్య, మాణిక్యమ్మ, పాపక్, కోటమ్మ, వీరన్న, వెంకటమ్మ, దశరథ్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ రిఫైనరీ, 60 టిపిహెచ్ కర్మాగారం ఏర్పాటు చేయాలి

## ఆయిల్‌ఫెడ్ గ్రోవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్నా

*అశ్వారావుపేట రూరల్, మార్చి 22 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట ప్రాంతంలోనే ఆయిల్‌ఫామ్ రిఫైనరీ, 60టిపిహెచ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, రైతాంగ సమస్యల సాధనకై ఆదివారం తెలంగాణ ఆయిల్‌ఫెడ్ జోన్ పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఆయిల్‌ఫెడ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ ముందుగా మా ఆయిల్ పామ్ రైతుల ప్రధాన డిమాండ్ అయిన జిల్లాకి కనీసం ఒక పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కట్టాలి అనే దానిలో భాగంగా ఆదివారం సిద్దిపేట జిల్లా నెర్మెట్ట లో 30 టీపీహెచ్ సామర్థ్యం తో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించటం శుభపరిణామం. అట్లాగే ఆయిల్ ఫెడ్ మా ప్రధాన డిమాండ్ లు నెరవేర్చాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో రిఫైనరీ కడితే ఇక్కడి క్రూడ్ ఆయిల్ ను ఇక్కడే ప్రాసెస్ చేస్తే ఆయిల్ ఫెడ్ కు మంచి లాభాలు వస్తాయన్నారు. ఇక్కడ నుండి 1 లక్ష టన్నులు సిద్దిపేట తరలించాలి అంటే సంవత్సరం లో 4 వేల ట్యాంకర్లు, కనీసం ఒక్కో ట్యాంకర్ కు 35 వేల నుండి 40 వేలు అనగా సంవత్సరానికి 16 కోట్లు కేవలం ట్రాన్స్పోర్ట్ ఛార్జి చెల్లించాలి. దానికి బదులు రూ.40 కోట్లతో ఇక్కడే రిఫైనరీ కట్టటం మంచిదన్నారు. ఈ ప్రాంతం లో వేరే పరిశ్రమలు వచ్చే అవకాశం లేదు కాబట్టి గత ఎన్నికల సమయం అన్ని రాజకీయ పార్టీలు ఇచ్చిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో రిఫైనరీ స్థాపన హామీ అమలు జరిపి ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధి కి, ఈ ప్రాంత యువత కి 1000 ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలన్నారు.

**అశ్వారావుపేట లో 60 టీపీహెచ్ ఫ్యాక్టరీ కట్టాలి:**

అశ్వారావుపేట ఫ్యాక్టరీ 2007 సంవత్సరం లో కట్టుబడి కాగా ప్రస్తుతం మెషినరీ పాతబడి గత సంవత్సరం అనేకసార్లు బ్రేక్డౌన్ అయింది. ఈ ఫ్యాక్టరీ 5 టన్నుల కెపాసిటీ నుండి దశల వారీ 30 టన్నులకు పెంచటం వలన లేటెస్ట్ మలేసియా టెక్నాలజీ మెషినరీ బిగించటానికి అనుకూలం కాదు కాబట్టి ఈ ప్రాంతం లో వస్తున్న కొత్త ఆయిల్ పామ్ తోటల విస్తరణ ను దృష్టిలో పెట్టుకొని ఒకే సారి 60 టీపీహెచ్ తో కొత్త ఫ్యాక్టరీ నిర్మించాలి అని డిమాండ్ చేశారు. పెద్దగా ఆయిల్ పామ్ విస్తరణ లేని చోట రూ.300 కోట్ల తో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కట్టి, రూ.40 కోట్లతో రిఫైనరీ కట్టటానికి సిద్ధపడిన ఆయిల్ ఫెడ్ కు గత ఆయిల్ ఇయర్ లో రూ.180 కోట్లు లాభాలు ఇచ్చిన ఉమ్మడి ఖమ్మం జిల్లా లోరూ.40 కోట్లతో రిఫైనరీ, రూ.60 కోట్లతో అశ్వారావుపేట లో కొత్త ఫ్యాక్టరీ కట్టటం పెద్ద కష్టం కాదని పేర్కొన్నారు. పామాయిల్ రైతుల ప్రయోజనాలను పరిరక్షి ంచేందుకు రిఫైనరీ,అశ్వారావుపేట లో కొత్త పామాయిల్ ఫ్యాక్టరీనిస్థాపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంబూరు ఉమామహేశ్వరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

*అశ్వారావుపేట రూరల్, మార్చి 22 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌లను లయన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా



సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు అధ్యక్షతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం అందిస్తా మన్నారు. లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలకు స్థలం కావాలని కోరగా చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మోహన్ రావు, జల్లిపల్లి కొండ, తాడేపల్లి రవి, సుబ్బారావు, కొఠారు చలపతిరావు, సీమకుర్తి వెంకటేశ్వరరావు, దూపగుంట్ల దుర్గారావు, మేడవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు పరాభవమే మిగిలింది

**అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**ఒక్కో నిరుద్యోగికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.20 లక్షలు బాకీ**

**సీతారామ ప్రాజెక్టుపై త్వరలో ఆందోళనకు శ్రీకారం**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర**

*తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం పరాభవ నామ సంవత్సరం సందర్భంగా బడ్జెట్ రూపొందించడంలో ప్రజలకు పరాభవమే మిగిలిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ తిరోగమ దిశలో ఉందని, అన్ని రంగాలను కూడా పూర్తిగా విస్మరించి, మోసాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టుకు పది వేల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ. 300 కోట్లు కావాల్సి ఉండగా రూ. 30 కోట్లే కేటాయించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి, ఆ ఫైల్‌నే గల్లంతు చేశారని ఆరోపించారు. ఫించన్ రెండు నుండి నాలుగు వేలకు పెంచుతామని చెప్పి బడ్జెట్‌లో కేటాయించలేదని, గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్దగా వాటిని పట్టించుకోవడం లేదని గత ప్రభుత్వం పంచాయితీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం ట్రాక్టర్లు కొనుగోలు చేయగా వాటి ఇన్సూరెన్స్ కూడా చెల్లించే పరిస్థితిలో లేదని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా వేతన సవరణ చేయకుండా విస్మరిస్తుందని, మూడు సార్లు రైతు బంధు ఎగ్గొటారని, రైతుభీమా గాలికొదిలేశారని, గత ప్రభుత్వ హాయాంలో రైతు చనిపోతే వారి ఖాతాల్లో వారం రోజుల్లో డబ్బులు జమ అయ్యేవని గుర్తు చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేల భృతి కల్పిస్తామని రెండు సంవత్సరాలు దాటిందని, ఒకొక్క నిరుద్యోగికి ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్షా ఇరవై వేల రూపాయలు బాకీ ఉందని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, గత ప్రభుత్వ హయాంలో పనులను పూర్తి చేసి ప్రారంభిస్తున్నారే తప్పా నేటి వరకు ఏ ప్రాజెక్టుకు కూడా శ్రీకారం చుట్టలేదని, సీతారామ ప్రాజెక్టుపై కలిసొచ్చే పార్టీలతో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ఆందోళనకు సిద్ధమవుతామని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, డి. వెంకట లాల్, కర్నాటి లక్ష్మారెడ్డి, జివిఆర్, షేక్ కమల్ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపురంలో నేడు పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభం

*తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త*

తల్లాడ పంచాయతీ శివారు నారాయణపురంలో ప్రజల భాగస్వామ్యంతో నిర్మించిన పిరమిడ్ ధ్యాన మందిరాన్ని సోమవారం ప్రారంభించనున్నారు.



ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కోసం వంద మందికి పైగా ధ్యానం చేయడం కోసం పిరమిడ్ మందిరాన్ని అద్భుతంగా నిర్మించారు. ప్రజల భాగస్వామ్యంతో దాదాపు రూ. 13 లక్షల వెచ్చించి, మందిరాన్ని ఏర్పాటు చేశారు. నారాయణపురం గ్రామస్థులు భక్తితో పాటు ధ్యానం అభివృద్ధి విషయంలో రాజకీయాలకతీతంగా నిధులు సమకూర్చుకోవడంతో వారికి వారే దిట్టగా అభివర్ణించవచ్చు. సోమవారం 112 సంవత్సరాల వయస్సున్న సంత్ మహరాజ్ చేతుల మీదుగా మందిరం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి కూడా ఏర్పాట్లు చేస్తుండగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మందిరాన్ని పరిశీలించారు.

# చిట్టెమ్మకు పలువురు నివాళులు

*తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్‌లో కళ్యాణపు కృష్ణయ్య మాతృమూర్తి చిట్టెమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, పులి వెంకట నర్సయ్య, ఓబూరి లోకేశ్వరరావు, అనుమోలు కృష్ణయ్య ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.

**కాంగ్రెస్ నాయకుల నివాళులు...**

చిట్టెమ్మ పార్థీవ దేహానికి కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్, కళ్యాణపు వెంకటయ్య, మధు, వీరబాబు, నాగేశ్వరరావు, కృష్ణయ్యలు నివాళులర్పించారు.



# నంది పురస్కారంతో దారాకు సన్మానం

*తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త*

ఉగాది పురస్కారం సందర్భంగా తల్లాడ లయన్స్‌క్లబ్ మాజీ జోన్ చైర్మన్



దారా శ్రీనివాసరావును స్వర్ణనంది అవార్డు పురస్కారం లభించింది.మొగిలి అండ్ ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ 2026 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ 320ఇ నల్గొండ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేసిన సేవా కార్యక్రమాలకు గాను దారాకు అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు దారాను అభినందించారు.

# ఆంజనేయ స్వామి ఆలయానికి మైక్ సెట్ వితరణ

**రాంకిషోర్ నాయక్...**

*కారేపల్లి మార్చి 22 ప్రభాతవార్త*

సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం పంచాయితీ అనంతరం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గిరిజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, భూక్య కిషన్ విజయలక్ష్మి ్మ దంపతులు, వారి కుమారులు భూక్య రూపేష్ నాయక్ లు ఆలయానికి మైక్ సెట్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ హారు, వాంకుడొత్ నరేష్ నాయక్, యువకులు సతీష్ , అఖిల్, అనిల్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను నూతనంగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన కామేపల్లి మండలం



కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. డిప్యూటీ సీఎం వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ను కూ డా వారు కలిసి శాలువా కప్పి సత్కరించా రు. జిల్లా కాంగ్రెస్ కమిటీలో తమకు అవ కాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ కుమార్ తదితర కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ బడ్జెట్ సవరించాలి.

### .సిపిఎం డిమాండ్

కారేపల్లి మార్చి 22 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ను తక్షణమే సవరించాలని సిపిఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారుమండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు 6 గ్యారెంటీలు 420 హామీల అమలకు 50 వేల 713 కోట్ల రూపాయలు ఏమాత్రం సరిపోయేది కాదని తక్షణమే బడ్జెట్ నిసవరించాలని ఆయన అన్నారు. వృద్ధులకు వితంతువులు 4000 పెన్షన్, వికలాంగుల 6000 వేల పెన్షన్ మహిళలకు 2500. భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12,000 ఊసే లేదు, ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పలేదన్నారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన 23 వేల179 కోట్ల రూపాయలు కేటాయింపు చూస్తా ఉంటే వ్యవసాయ రంగంపై ప్రభుత్వానికి ఉన్నశ్రద్ధ అర్థమవుతుందన్నారు. మానవ అభివృద్ధికి దేశ అభివృద్ధి కి ఎంతో అవసరమైన విద్యారంగ అభివృద్ధికి కేటాయింపు నామ మాత్రమే ప్రభుత్వం విద్య రంగాన్ని కాపాడాల్సిన వారే బడ్జెట్ కేటాయింపు చూస్తుంటే ప్రైవేటు విద్య ప్రోత్సాహం వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశామని చెప్తుంది ప్రాజెక్టులు. పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా సంక్షేపదకాలు సక్రమంగా అమలు చేయకుండా అప్పు చేసిన డబ్బు దేనికి ఖర్చు పెట్టారో కూడా తెలియటం లేదు ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులుచూస్తే ఉత్పత్తి రంగానికి నిధులు తగ్గిస్తూ ప్రాధాన్యత లేని రంగానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. రైతు భరోసా, దళిత గిరిజన వెనకబడిన తరగతుల సంక్షేమ నిధుల్లో కూడా కోత పెడుతుంది, ఇది కోతల బడ్జెట్, కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక బడ్జెట్, అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన బడ్జెట్ పునసమీక్షి ంచి ప్రాధాన్యత రంగాలకు బడ్జెట్ను పెంచేలా ప్రస్తుత బడ్జెట్ సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు. భానోత్ బన్సీలాల్. దాసరి మల్లయ్యా. తేజావత్ చందర్. దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు



## హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సామూహిక పారాయణానికి భారీగా తరలి వెళ్లిన మహిళలు

వైరా టౌన్ మార్చి 22 (ప్రభాత వార్త)

శ్రీ వాసవీ మహా శక్తి మహోత్సవం తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గుప్తా ఆధ్వర్యంతో ఎల్ బి స్టేడియం నందు జరిగే వేలాది మందితో సామూహిక వాసవీ పారాయణం చలో



హైదరాబాద్ వైరా నుండి భారీ సంఖ్యలో మహిళలు బయలుదేరారు. వారి కోసం ప్రత్యేకంగా ఐదు బస్ లు ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలి రావడంతో ఆ బస్సులను వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, ఆదివారం డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ తో కలిసి జండా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాపా మురళి కృష్ణా, ముళ్ళపాటి సీతా రాములు, మిట్టపల్లి నాగి, కోధుమూరి కోటేశ్వర రావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, రాయల కృష్ణా రావు, వేముల రత్నాకర్, మిట్టపల్లి రాఘవ రావు, రంగాజనార్ధన్ రావు, అనుమాలు భాస్కర్ రావు, తాటికొండ రాము పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుడిని అన్నం పౌండేషన్ కు తరలింపు...

వైరా టౌన్ మార్చి 22 (ప్రభాతవార్త)

వైరా మండలం స్టేజి పినపాక గ్రామం వద్ద గత కొద్దిరోజులుగా మానసిక స్థితి సరిగా లేకుండా తిరుగుతున్నటువంటి మానసిక దివ్యాగుడిని గుర్తించి. ఎస్సై పుష్పాల రామారావు వైరా పోలీస్ స్టేషన్ కు తరలించి అన్నం ఫౌండేషన్ కు సమాచారం అందించి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతనిని అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు కు అప్పగించినారు. మానసిక దివ్యాంగడి యొక్క భాషను బట్టి అతను తమిళనాడు రాష్ట్రానికి




చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు అన్న ఫౌండేషన్ చైర్మన్ అన్నా శ్రీనివాసరావు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## ఆదివాసీలు సమావేశాలు పెట్టుకునే హక్కు లేదా?

### తుడుం దెబ్బ నేతలు బచ్చలి కల్తీ

కారేపల్లి మార్చి 22 ప్రభాతవార్త

ఏజెన్సీలో ఆదివాసీలు స్వేచ్ఛగా సమావేశాలు పెట్టుకునే హక్కు లేదా అని రాష్ట్ర నాయకులు మై పతి అరుణ్ కుమార్ ను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఖమ్మం జిల్లా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు కోశాధికారి కల్తి రాంప్రసాద్ అన్నారు. గాంధీ నగరంలో ఆదివారం వారు మాట్లాడుతూ తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా కమిటీ నిర్మాణాల లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కోసం బయలుదేరిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ ను అరెస్టు చేయడాన్ని ఖమ్మం జిల్లా తుడుం దెబ్బ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపార.. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొంతమంది ఆదివాసీలపై చేస్తున్న దౌర్జన్యాన్ని తుడుం దెబ్బ చూస్తూ ఊరుకోదని త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు






## కోట మైసమ్మ ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు భారీగా తరలివచ్చిన భక్తులు

కారేపల్లి మార్చి 22 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ కోటమైసమ్మ ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్స వాలు మహాపూర్ణాహుతితో ఆదివారం ముగిసాయి. వేదమంత్రోచ్చారణలతో ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాబిరామారావువిజయలక్ష్మి ృ ఈవో





వేణుగోపాలచార్యులు దంపతులు పగడాల మోహనకృష్ణ మంజుల దంపతుల ప్రత్యేక హోమాలు నిర్వహించారు . ఆలయ పూజారి కొత్తలంక కైలాస్ శర్మ పర్యవేక్షణలో కొడమంచిలి ఫణి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణంలో మహిళలచే ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు అనంతరం మహాపూర్ణాహుతి మనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజల్లో ఆలయ ప్రాంగణంలోగల దేవతామూర్తులన్నింటికి పవిత్రారోహణం, కలశ ఉద్వాసనము, నిర్వహించిన అనంతరం మహదాశ్వీరచనం, పండిత సత్కారంతో ఈ ఉత్స వాలు ముగిసాయి. చివరిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . సింగరేణి మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పూజారి కైలాసశర్మ పర్సా సాయికుమార్ పగడాల మోహనకృష్ణ, సింగరేణి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్ తాటిపల్లి సుబ్బారావు గోపాల్ బట్టడ్, నారాయణదాసు లాహోటి ,వినోద్ లాహోటి ,శ్రీరంగం సుబ్బారావు ,,పసుమర్తి శ్రీనివాస్ అనిల్ బూతుడాతదితరులు పాల్గొన్నారు.

## యువత విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### దారావత్ మోహన్ నాయక్

కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :

యువత చదువుతో పాటు క్రీడారంగం లో నూ రాణించాలని బీజేపీ జిల్లా నాయకు లు దారావత్ మోహన్ నాయక్ పిలుపు నిచ్చారు. కామేపల్లి




మండలం పింజరమ డుగు గ్రామ యువతకు ఆయన బ్యాడ్మిం టన్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదప డతాయని తెలిపారు. క్రీడాకారులను ప్రో త్సహించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానికు లు పాల్గొన్నారు.

# శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలి...

## - శాలివాహనుడి జయంతి వేడుకల్లో టీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నేదునూరి

**సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త:**



శాలివాహనుడు కుమ్మరుల ముద్దు బిడ్డని చారిత్రక పురుషుడనిభారతదేశంను పాలించిన రాజులలో గొప్పవాడని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని టీకేఎస్880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య అన్నారు. విదేశీ రాజుల గుండెల్లో నిద్రపోయిన సింహస్వప్నమని బహుజనులకు స్ఫూర్తి ప్రదాత విక్రమార్కున్ని జయించిన వీరుడు కుమ్మరులు,బహుజనులు శాలివాహనుడిని స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాధికారం చేపట్టాలని టీకేఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నేదునూరు కనకయ్య పిలుపునిచ్చారు. శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్బండ్ వేదిక గా ఆదివారం శాలివాహనుడు జయంతి వేడుకలుఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దాశరథి సాహిత్య అవార్డ్ గ్రహీత ప్రముఖ రచయిత అన్నవరం దేవేందర్( బువ్వ కుండ దీర్ఘ కవిత రచయిత) మాట్లాడుతూ కుమ్మర కులంలో జన్మించిన శాలివాహనుడు రాజ్యం ఏల్నడఆదర్శనీయమన్నారు. శాతవాహనులే శాలివాహనులని దక్షిణ భారతదేశం పాలించడంతో పాటు ఉజ్జయినినీ రాజదానిగా చేసుకునీ ఉత్తర భారతదేశంను పాలించిన విక్రమార్కున్ని ఓడించగా భారతదేశం అంతాశాలివాహనుడి ఏలుబడిలోనికి వచ్చిందన్నారు.తెలంగాణ బీఖిసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ రచయిత గాజోజు నాగభూషణం మాట్లాడుతూ శాతవాహనులు కోటిలింగాలను, ప్రతిష్ఠానపురంను, ధాన్యకటకంలను రాజదానులుగా చేసుకుని 400 సంఖీ"రాలకు పైగా 32 మంది రాజులు పాలించారు అని అన్నారు.డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ రచయిత బుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూహాలుడు,గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి ముఖ్యులనీ, స్త్రీల అభివృద్ధికి సంక్షేమానికి అత్యంతగౌరవంఇచ్చారన్నారు.శాలివాహనుడు 400,000వేలకు పైగా పద్యాలు రచించారనీ రాజకవనీ అన్నారు.కుమ్మర సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంకావాలని ఐక్యతతో బలంపుంజుకునీ చైతన్యమై శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకొని ఆత్మగౌరవంతో హక్కుల రక్షణకు ముందుకు సాగాలన్నారు. కుమ్మర సామాజిక వర్గానికి చెందిన మహాపురుషులు శాస్త్రవేత్తలు రచయితల వర్ధంతులు ఖిజయంతుల నిర్వహణలో బి ఖిసి వర్గాలను బహుజనులు భాగస్వాములు చెయ్యటానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు బిక్షపతి లక్ష్మీనారాయణ జి పి రావు శ్యాంకుమార్ శ్రీనివాస్ రూపేష్ పూర్ణచందర్ మహేందర్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం...

## - బికేయంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు...

**సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త:**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించి కూలీలందరకిపనులు కనిపించాలని మహాత్మా గాంధీపేరునుపునరుద్ధరించాలని రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని రెండు వందల రోజులు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం బేతపల్లి లో ఆదివారం జరిగిన కూలీలసమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టకొట్టేందుకుప్రయత్నిస్తుందని అందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జిపథకం పేరుతో కూలీల పని లేకుండా చేసేందుకు వందరోజుల పథకాన్ని 60 రోజు లు పనులు లేకుండా చేసి 125 రోజులకు పెంచారని తద్వారా కూలీలకు 40 రోజుల పనులు కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కూలీలకు ఐరిస్ ఫోటోలు తీయాలని రెండుసార్లు ఫోటోలు తీయాలని నిబంధనలు పెట్టి ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని ఉపాధి హామీ పథకాన్ని రక్షి ంచుకుందాం అనే నినాదంతో బి కే ఎం యు ఆధ్వర్యంలో కూలీల సమీకరించి పోరాటానులకు సిద్ధమవుతున్నామని దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ పుల్లమ్మ మహాలక్షి ్మ సత్యవతి రాజ్యం రాములమ్మ ప్రభావతి వెంకటలక్షి ్మ శ్రావణి పార్వతి తదితర కూలీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మట్టా దయానంద్

**కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీలో ఆదివారం జరిగిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న పెనుబల్లి యువకుడు

**పెనుబల్లి, మార్చి 22, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతి కుమార్ (సన్ ఆఫ్ రంజా) అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకొని విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. పర్వత అధిరోహణలో తన ప్రతిభను నిరూపిస్తూ దక్షి ణాఫ్రికాలోని మోంట్ కిలిమంజారో, రష్యాలోని మోంట్ ఎల్బ్రూస్ వంటి ప్రముఖ శిఖరాలను విజయవంతంగా అధిరోహించినందుకు ఆయనకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు ప్రదానం చేయబడింది.ఈ అవార్డు కార్యక్రమం విశాఖపట్నంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రతా బగ్చి (ఐ పి ఎస్ ), అలాగే రవిశంకర్ మలిశెట్టి (ఐఆర్ ఎస్ ), సినీ నటుడు రాజీవ్ కనకాల, డా. సత్య వోలు రాంబాబు, ఎల్.ఎన్. తుమ్మడి రామ్ కుమార్, డా. కిషోర్ కుమార్, కస్టమ్స్ అధికారి సతీష్ సింగ్, రాపర్తి రాజా, కార్తీక్ తదితరులు హాజరై అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మోతి కుమార్ సాధనను ప్రశంసిస్తూ, యువతకు ఆయన ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇక ప్రస్తుతం మోతి కుమార్ ప్రపంచంలోని అత్యున్నత శిఖరమైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఎవరెస్టు శిఖరంపై భారత జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన లక్ష ్యంగా పెట్టుకున్నారు. ఈ మహత్తర లక్ష ్య సాధనకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం దాతలు, ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరుతున్నారు. మోతి కుమార్ లక్ష ్యం నెరవేరి, ఎవరెస్టు శిఖరంపై జాతీయ జెండా ఎగరేయాలని స్థానికులు, అభిమానులు ఆశిస్తున్నారు. ఈ విజయంతో పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లాకు మరింత గౌరవం చేకూరనుంది.




# చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ మట్ట..


**సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త:**



వేంసూరు మండలంకుంచపర్తి శ్రీ మారెమ్మ తల్లి సన్నిధిలో బీరాపల్లి గ్రామానికి చెందిన మందపాటి వెంకట నరసారెడ్డిజ్యోతిలా మనుమరాలు అన్నప్రాసన వేడుకలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారి "అశ్లేష ను ఆశీర్వదించారు. మండలం పరిధిలోని చౌడారం గ్రామానికి చెందిన పందివెంకటేశ్వరరావు కృష్ణవేణి లా కుమార్తె పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో చి"ప్రితికా ను డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పుచ్చకాయల సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# శీలపురెడ్డి వారి నూతన ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దయానంద్

**కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త:**



కల్లూరు పట్టణంలో ఆదివారం జరిగిన శీలపురెడ్డి వారి నూతన ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్,కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# లబ్ధిదారులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ

**పెనుబల్లి, మార్చి 22, ప్రభాతవార్త :**

పెనుబల్లి రైతు వేదిక నందు ఆదివారం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ ఛైర్మన్ రాచబోయిన కోటేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పెనుబల్లి , కుప్పెనకుంట్ల, అడవిమల్లెల రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించడానికి ఏర్పాటు చేసిన దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు హాజరై కార్యక్రమాన్ని వీకించి విజయవంతంగా పాల్గొన్నారు.

# పేదల ఫ్రిజ్..యమ క్రేజ్..!

**మండుతున్న ఎండలకు..తల్లడిల్లుతున్న ప్రజలు.**

**చల్లని నీటి కోసం ప్రజలు వెతుకులాట**

**.మట్టి కుండలు మన నాగరికతకు..దర్పణం.**

**పేదల ఫ్రిడ్జు..మట్టి కుండలు.**

**కూజలు..కుండల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి.**

**డిమాండ్ ను బట్టి ధర..పెంచుతున్న విక్రయిదారులు.**

*ఏన్కూరు,మార్చి 22, ప్రభాత వార్త :*

తరాలు మారుతున్న..సంప్రదాయ మట్టి పాత్రలు ఉపయోగం నానాటికి..వి లువ పెరుగుతూ వస్తోంది.ప్రస్తుత తరుణంలో ప్లాస్టిక్ ఉపయోగం పెరుగు తుంది.మట్టి కుండలోని నీరు..ఆహారం శ్రేయస్కరమైనది జగ మెరిగిన స త్యం.పుట్టిన ప్రతి జీవికి ఆహారం అందించేది నేలతల్లి..అలాంటి నేల తల్లి నుంచి సేకరించిన మట్టితో తయారుచేసిన కుండలకు ఆయుష్ ను సైతం పెంచే శక్తి ఉంది.ఒకవైపు వేసవి తాపం రోజురోజు పెరుగుతుంది.దీంతో అం దరూ మట్టికుండలపై ఆసక్తి చూపుతున్నారు.పేదవాడి ఫ్రిజ్ గా ప్రాచుర్యం పొందిన మట్టి కుండలు.మార్చిలోని ఎండలు మండుతున్నాయి.

**వేసవి తా పం నుంచి శరీరానికి చల్ల దనం కోసం ప్రజలు వెంపర్లాడు తున్నారు..**

ఫ్రిజ్ ల లో చల్లని నీటిని తాగుతూ సేద తీరుతున్నారు..కానీ పేదలు మాత్రం మట్టి కుండల కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు..పేదల రిఫ్రిజిరేటర్ గా చల్లటి నీళ్లు ఇచ్చేవిగా గాక ఆరోగ్య పరంగా గొప్ప లాభాలు కలిగిన స్థాయి మట్టి కుం డలు..వేసవిలో మట్టి కుండలను కోరుకునే వారి సంఖ్య పెరుగుతుండడంతో వారి అభిరుచులకు అను గుణంగా కొత్త డిజైన్లతో కుండలు తయారు చేస్తుం దడంతో మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది. వేసవి కాలం ప్రారంభం నుంచే ఎండలు మండుతున్నాయి.జిల్లా వ్యాప్తంగా..అన్ని గ్రామాలలో మార్చి నెల లోనే



ఎండలకు తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.వేసవి తాపం నుంచి..శరీరానికి చల్లదనాన్ని కలిగించేందుకు ప్రజలు తమ ఆర్థిక స్తోమతలకు అనుగుణంగా రకరకాల వస్తువులను సమకూర్చు కుంటున్నారు. ఆర్థిక స్తోమత కలిగినవారు..వేసవిలో రిఫ్రిజిరేటర్లను కొనుగోలు చేస్తుండగా..స్తోమత లేని వారు మట్టి కుండలనే ఫ్రిజ్జులుగా భావిస్తున్నారు.ఆర్థిక స్తోమత కలిగిన వారు కొందరు ఆరోగ్యానికి దృష్టిలో ఉంచుకొని మట్టి కుండలకు ప్రాధాన్యమిస్తున్నారు.దీంతో వేసవిలో మట్టికుండలకు డిమాండ్ పెరుగుతుంది.

**మట్టికుండలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి**

మట్టి కుండలు నీటిని చల్లగా ఉంచుతాయి.పేదల రిఫ్రిజిరేటర్ గా చల్లటి నీళ్లు ఇచ్చేవిగా గాక ఆరోగ్యపరంగా గొప్ప లాభాలు కలిగిస్తాయి.ప్రాచీన కాలము నుంచి మట్టి కుండలకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.మట్టి కుండలు మన నాగరికతకు..దర్పణం..ఆధునిక పరికరాల వాడకానికి ముందు ప్రతి ప నికి మట్టికుండలను ఉపయోగించేవారు.మట్టి సహజంగా ఆక్సి జన్ రిలీజ్ చే స్తుంది.గది వాతావరణాన్ని సమతుల్యం చేస్తున్నట్లు తెలుస్తుంది.ప్లాస్టిక్ కం టే..మట్టి కుండలు పర్యావరణానికి ఎంతో ఉపయోగంగా చెప్పవచ్చు.మట్టి కుండలలోని చల్లని నీరు వేసవి తాపానికి విరుగుడు గాను ఉపయోగపడు తుంది.మట్టి కుండలలో నీరు ఆరోగ్యానికి మంచిదిగా భావిస్తున్నారు.వేసవి లో మట్టికుండలను కోరుకునే వారి సంఖ్య



పెరుగుతుండడంతో వారి అభిరు చి అనుగుణంగా కొత్త డిజైన్ లతో కుండలు తయారు చేస్తుండడంతో మార్కె ట్ లో డిమాండ్ బాగా పెరుగుతుంది.మట్టి కుండ నీళ్లలో ప్రయోజనాలు అధి కముగా ఉన్నట్లు తెలుస్తుంది.నీళ్లలో ఖనిజాలు కలిసి చల్లగా ఉంచుతుంది.. జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది..బీపీ..షుగర్..నియంత్రణ అవుతాయని సమా చారం.

**మట్టి కుండలు బట్టి ధరలు..**

మట్టి కుండలను బట్టి ధరలను నిర్ణయిస్తున్నారు.చిన్న కుండ 100 రూపాయలు నుండి..250 రూపాయలు వరకు విక్రయిస్తున్నారు.పురాతన కాలం నుంచి కూడా మట్టి పాత్రలు వాడుతున్నారు..వ్యవసాయ మొదలైనప్పటి నుంచి మట్టికుండల వాడకం భారీగా పెరిగినట్లు చరిత్ర చెబుతుంది.గ్రామాలు..పట్టణాలు అనే తేడా లేకుండా మట్టికుండల వాడకం వేసవిలో పెరిగింది.

# ముచ్చటగా మూడోసారి ముడిపడేనా...!

**విజయవంతంగా మూడోసారి శంకుస్థాపన.**

**గ్రామ పంచాయతీ భవన నిర్మాణం గమ్యం చేరేనా...!**

*అశ్వాపురం,ప్రభాతవార్త,మార్చి 22:*

అశ్వాపురం మండలంలోని సీతారాంపురం గ్రామపంచాయతీ లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం ముచ్చటగా మూడోసారి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో సీతారాంపురం గ్రామం గొల్లగూడెం గ్రామపంచాయతీలో భాగంగా ఉండేది. గ్రామ పంచాయతీల విభజనలో భాగంగా సీతారాంపురం గ్రామపంచాయతీగా ఏర్పడింది.ఉమ్మడి గ్రామపంచాయతీకి ఉన్న గ్రామపంచాయతీ భవనం గొల్లగూడెం గ్రామానికి వెళ్లగా ఈ గ్రామపంచాయతీకి పంచాయతీ భవనం లేదు.సుమారు మూడు సంవత్సరాల కిందట గ్రామపంచాయతీకి నూతనంగా ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా గ్రామపంచాయతీ భవనానికి నిధులు కేటాయించారు.అయితే ఆ సందర్భంలో భవన నిర్మాణానికి స్థలం లేకపోగా గ్రామంలోని తెల్లాకుల రాములు భారతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తెల్లాకుల కృష్ణ తన భూమిలో సర్వేనెంబర్ 282/బి లో రెండు గుంటల స్థలాన్ని విరాళంగా గ్రామపంచాయతీ పాలకవర్గానికి అందజేశారు.ఆనాటి నుంచి పలు దఫాలుగా గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేయడానికి శంకుస్థాపనలు చేయడం పలు అడ్డంకులు కలిగి ఆపివేయటం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఇప్పుడు గ్రామపంచాయతీకి నూతన పాలకవర్గం ఏర్పడడంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ విషయం మళ్లీ తెర మీదికి వచ్చింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గ్రామ పెద్దలు పాలకవర్గం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేశారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ఊరు కోసం స్థలాన్ని విరాళంగా ఇచ్చిన స్థలదాత ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణం చేపట్టకుండా ఉండటంతో మనోవేదనకు గురవుతున్నారు ముచ్చటగా మూడోసారి శంకుస్థాపన చేసిన ఈ భవన నిర్మాణ కార్యక్రమం పూర్తవుతుందో లేదో వేచి చూడాలి.






# ముందస్తు అడిష్మన్ ల పై చర్యలు చేపట్టాలి

**బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్**

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :*

202627 విద్యా సంవత్సరంకు గాను జిల్లాలో ముందస్తుగా అడ్మిషన్లు ఇస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి మండల బిఎస్పీ ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి నందు విలేకరులతో బొడ్డు బాబురావు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఇంకా పూర్తికాక ముందే జిల్లాలో కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నాయని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఇకనుండి ముందస్తు అడ్మిషన్లు చేపట్టవద్దని ఆయన అన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేపట్టే విద్యా సంస్థల పై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన చెప్పారు.



# నేతల అరెస్టులను ఖండించిన తుడుం దెబ్బ

**ఆదివాసి ఉద్యమాలను నిర్బంధిస్తే ప్రతిఘటన తప్పదు**

**తుడుం దెబ్బ నేతలు**

*కారేపల్లి మార్చి 22 ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా తుడుం దెబ్బ కమిటీ నిర్మాణాల భాగంగా డాక్టర్ మైపతి ఆరుణ్ కుమార్ సహా చర రాష్ట్ర కమిటీ నాయకులు వెళ్తున్న



క్రమంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని తుడుం దెబ్బ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తుడుము దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజు రాష్ట్ర నాయకులు పోదేం రామూర్తి లు అన్నారు. కారేపల్లి లో ఆదివారం వారు మాట్లాడుతూ ఈ చర్య ప్రత్యక్షంగా లంబాడీల యొక్క కుట్రలో భాగమని ఆరోపించారు. తుడుం దెబ్బ ఉద్యమకారులఉద్యమాల పైన చేస్తున్నటువంటి దౌర్జన్యాలను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి కుట్రలు కుతంత్రాలతో తుడుందెబ్బ ఉద్యమాన్నిఅణచివేయలేరన్నారు .ఇలానే కుట్రదారుల యొక్క కుట్రలు ఆదివాసి ఉద్యమాల పైన నిర్బంధాన్ని పోలీసు యంత్రాంగం మోపే ప్రయత్నం చేస్తే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చే శక్తి తుడుం దెబ్బ ఉద్యమానికి ఉద్యమకారులకు ఉందని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా మీరు చూసుకుంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఉన్న లంబాడి వాళ్ళ పరిస్థితి ఏమిటో అవగతం అవుతుందా అన్నారు.మా హక్కుల కోసం మేము పోరాటం చేస్తే మీకు ఎందుకు కడుపు మంట మాకు వచ్చే నిధులని దుర్వినియోగం చేస్తూ మానాయకుల మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఏమిటి అన్నారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి ఖమ్మం జిల్లా తుడుం దెబ్బ కమిటీ కుంజా వసంత్ మోకాల సతీష్ కుమార్ బొర్రా స్వామి పులసం భద్రం తదితరులున్నారు.

## దుమ్ముగూడెం ఆనకట్టకు

# పెనుముప్పు పొంచిఉందా..!







**వేలకోట్ల రూపాయలు బంగాళాఖాతంలో కలిసినట్లేనా..**

**ప్రకృతి వినాశనం,పర్యావరణం పరిహాసం**

**అభివృద్ధి మాటున జరుగుతున్న విధ్వంసం**

**పెను నష్టం సంభవించితే కారకులెవరు..?**

**రాజమార్గాల అనుమతి తాత్కాలితమా,శాశ్వతమా..!**

**అశ్వాపురం, ప్రభాతవార్త**

అశ్వాపురం మండలంలోనిబట్టీల గుంపు, రాంనగర్ ఇసుక రీచ్ లలో గోదావరి నది లో రాత్రి పగలు తేడా లేకుండా తోడుతున్న ఇసుక వల్ల పెనుముప్పు పొంచి ఉందా, విచ్చలవిడిగా నిర్దేశిత లోతులో కాకుండా రెట్టింపు మొత్తం లోతులో , పరిధి దాటిన విస్తీర్ణంలో ఇసుక తోడటం వలన, నిర్దేశిత ప్రాంతం కంటే అధిక మొత్తంలో గోదావరి మధ్య స్థానాన్ని దాటి రహదారులు ఏర్పరచుకొని ఇసుక తరలిస్తున్న నేపథ్యంలో నది విస్తీర్ణం కుచించుకుపోయి,నది లోతు పెరిగి పరివాహక ప్రాంతం కోతకు గురై దశాబ్దాల క్రితం కట్టిన దుమ్ముగూడెం ఆనకట్ట, వేలకోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సీతమ్మ బ్యారేజ్ లకు ప్రమాదం పొంచి ఉంది. ఈ దుమ్ముగూడెం ఆనకట్ట ద్వారా నిల్వ ఉన్న నీటితో వందలాది గ్రామాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు, లిఫ్ట్ ఇరిగేషన్లు, ఆసియాలోనే పేరుగాంచిన భారజల కార్మాగారం లకు నీటి సౌకర్యం కలుగుతుంది. అలాగే వేలకోట్ల రూపాయలతో లక్షలాది ఎకరాలలో సాగునీటి కోసం నిర్మించిన సీతారామ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచే నీరు లభిస్తుంది. కానీ ఈ ఇసుక మాఫియా వల్ల పర్యవేక్షణ నియంత్రణ లేని ఇసుక తోడకం వల్ల నిర్దేశిత లోతు కంటే ఎక్కువగా రెండు రెట్లు మూడు రెట్లు మీటర్ల లోతుగా ఇసుకను గోదావరి నది నుంచి తవ్వి తరలించడం వల్ల ద్రవ పీడనం నీటి ఒత్తిడి, పెరిగి దుమ్ముగూడెం ఆనకట్టకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. దుమ్ముగూడెం ఆనకట్ట కింద వేలకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీతమ్మ బ్యారేజ్ పిల్లర్లు కూడా కోతకు గురై వేలకోట్ల రూపాయల సంపద బంగాళాఖాతంలో కలిసే ప్రమాదం కూడా కలదు.ఇదే కనుక దురదృష్టవశాత్తు జరిగితే భారత దేశ చరిత్రలోనే ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉండదు అన్న సందేహం కలదు.ఇంత జరుగుతున్నా ఇక్కడికి ఏ అధికారి రారు. ఏ మేరకు ఇసుక తరలిస్తున్నారో, ఎంత లోతులో సేకరిస్తున్నారో కన్నెత్తి కూడా చూడకపోవటంపై అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా వందలాది లారీ లలో ఇసుకను అక్రమ రవాణా చేయటం వలన వందల కోట్ల రూపాయలు నల్లబజారుకు తరలుతుంది.

### సీతమ్మ బ్యారేజ్ కు తిప్పలు తప్పవా..!



టీజీ ఎండిసి నిబంధనల ప్రకారం ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయాలి. కానీ ఈ రీచ్ లలో ఎక్కడా కూడా సంపూర్ణంగా సీసీ నిఘా వ్యవస్థ లేకపోవడంతో దీనిలో మతలబు ఏమిటో అర్థమవుతుంది. అక్రమ రవాణాకు ఈ సీసీ కెమెరాలు అడ్డమవుతాయని కారణంతోనే వీటిని ఏర్పాటు చేయలేదని పలువురు పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుక రవాణా వల్ల వచ్చే ఆదాయంతో గ్రామాల అభివృద్ధి చెందుతాయని దీని ద్వారా వచ్చే డిస్టిక్ మినరల్ ఫండ్ ద్వారా గ్రామాల అభివృద్ధి చేసుకోవచ్చని అధికారులు తెలియజేస్తున్న విషయంలో వాస్తవం ఉన్నా, పర్యవేక్షణ నియంత్రణ లోపాల కారణంగా రాబోయే రోజుల్లో పెను విధ్వంసం జరిగే అవకాశం కూడా లేకపోలేదు. కారణం గోదావరి నదిలో భారీ యంత్రాలతో ఇసుకను తోడటం వలన పర్యావరణం దెబ్బ తినడమే కాకుండా , జీవవైవిధ్య వనరులకు నష్టం వాటిల్లే ప్రమాదం కలదు. ఇసుక వంటి సహజ వనరుల తవ్వకాల్లో సుస్థిర పద్ధతిలో పొదుపు పాటించకపోతే దుష్పరిణామాలు తీవ్రంగా ఉండి నదుల ప్రవాహ స్థితిగతులు, దిశ మారిపోయి వరదల జల ప్రవాహాల ఒత్తిడికి ప్రాజెక్టులు దెబ్బతిని, పరిసర ప్రాంత జనావాసాలపై వరదలు విరుచకపడి భారీ ప్రాణనష్టాన్ని ఆస్తి నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉంది.ఈ అక్రమ తవ్వకాలపై కనీసం నియంత్రణ లేదు. పర్యావరణ మోలిక సదుపాయాలకు ముప్పు వాటిల్లుతూ నదీ గర్భాలను దెబ్బతీస్తున్న పర్యావరణ వ్యవస్థను నాశనం చేస్తున్నారు. విచ్చలవిడి దోపిడీ వలన భవిష్యత్తులో భూగర్భ జలాలు పడిపోవడంతో పాటు తీవ్రమైన పర్యావరణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.అక్రమార్జనే పరమావిదిగా రెచ్చిపోతున్న ఇసుక మాఫియా అరికట్టే అధికారులు కరువైపోయారు. కళ్ళకు కట్టినట్టు కళ్ళ ముందు అన్నీ కనపడుతున్నా సంబంధిత పలు శాఖల అధికారులు స్పందించకపోవడంపై అంతర్యం ఏమిటో అర్థం కావట్లేదు.ఈ అక్రమ రవాణాకై ఉపయోగిస్తున్న రాజమార్గాలకు తాత్కాలిక అనుమతులున్నాయా లేక శాశ్వత అనుమతులు ఇచ్చారా అనే అనుమానం కూడా ప్రజల్లో లేకపోలేదు. ఇప్పటికైనా రాబోయే నష్టాన్ని గ్రహించి ఈ కార్యక్రమాలతో అనుసంధానం గా వ్యవహరిస్తున్న ఎనిమిది శాఖల అధికారులు తక్షణమే స్పందిస్తారో స్పందించరో వేచి చూడాలి.

# ప్రభుత్వ శాఖలో పాతుకుపోయారు...!

**ప్రజా పరిపాలన పై తీవ్ర ప్రభావం..**

**చేతివాటం ప్రదర్శిస్తున్న సీనియర్లు**

**కలెక్టరేట్‌లో అత్యంత కీలక విభాగాల్లో కూడా ఇదే తంతు**

**బదిలీలు చేయాలంటున్న సహోద్యోగులు**

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్యాలయం లేదా ఒకే స్థలంలో నాలుగు సంవత్సరాల కు పైగా పనిచేస్తున్న ఉద్యోగులను ఆ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి బదిలీ చేసే నిబంధన విధించింది. అయితే జిల్లాలోని కొన్ని శాఖల్లో మాత్రం సీనియర్లు ఒకే కుర్చీని పట్టుకొని వేలాడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఒకే శాఖలో పాతుకుపోవడంతో పరిపాలన ముందుకు సాగడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి దీర్ఘకాలికంగా ఒకే చోట కొనసాగుతూ ఉండడంతో ప్రజా పరిపాలన పై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని పలువురు చెప్పుకుంటున్నారు కానీ కొంతమంది తమ ఇన్ఫ్లుయెన్స్ ఉపయోగించి డిప్యూటీషన్లో బదిలీలు తమ



వరకు రానీయకుండా చూసుకుంటున్నారు తమపై అధికారులకు ఎంతో కొంత చెప్పి పంపం గడుపుకుంటున్నారు ఒకేచోట ఏళ్ల తరబడి ఉండడంతో ఆ శాఖ మరింత పట్టు సాధించి తాము చెప్పిందే జరగాలని శాసించే స్థాయికి చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా పంచాయతీరాజ్ డిఆర్డిఏ రెవిన్యూ శాఖలో ఈ పరిస్థితి మరింత దారుణంగా కనిపిస్తోంది.

**దీర్ఘకాలిక కొనసాగింపుతో ప్రజా పరిపాలనపై ప్రభావం**

తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్యాలయం లేదా స్థలంలో నాలుగు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న ఉద్యోగులను, వారు డిప్యూటేషన్‌లో ఉన్నా లేదా సాధారణ నియామకంలో ఉన్నా, బదిలీ చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే ఈ మార్గదర్శకాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సక్రమంగా అమలు కావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కలెక్టరేట్ , మండల కార్యాలయాలలోని పంచాయతీ రాజ్, పంచాయతీ, డీఆర్‌డీఏ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ పరిస్థితి కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. నాలుగో తరగతి సిబ్బంది నుంచి గెజిటెడ్ మరియు నాన్‌గెజిటెడ్ అధికారుల వరకు పలువురు ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా అదే స్థానాల్లో కొనసాగుతున్నారని సమాచారం. ఈ విధంగా దీర్ఘకాలంగా ఒకే చోట కొనసాగడం వల్ల కొందరు అధికారులు ఫైళ్ల కదలికపై ప్రభావం చూపుతూ పరిపాలనా నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీని కారణంగా ప్రజలకు సంబంధించిన అనేక ఫిర్యాదులు మరియు సేవా సంబంధిత అంశాలు పెండింగ్‌లో ఉండి, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**కలెక్టరేట్‌లో అత్యంత కీలక విభాగాల్లో...**

జిల్లా కలెక్టరేట్‌లో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో, కలెక్టర్ పేషీ సహా పలు ముఖ్య విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సిబ్బంది నాలుగు సంవత్సరాలకు పైగా డిప్యూటేషన్‌పై కొనసాగుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వం 2024లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, మూడు సంవత్సరాలకు పైబడిన డిప్యూటేషన్ సిబ్బందిని తమ అసలు విభాగాలకు తిరిగి పంపించాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆదేశాలు పూర్తిగా అమలు కాలేదని సమాచారం. కొంతమంది సిబ్బంది తమ ప్రభావాన్ని వినియోగించి మళ్లీ అదే స్థానాల్లో కొనసాగుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీని వల్ల పరిపాలనా పారదర్శకత, సమర్థతపై ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందువల్ల, సంబంధిత ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గంభీరంగా పరిగణించి, ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**బదిలీలు చేయాలంటున్న సహోద్యోగులు**

దీర్ఘకాలికంగా ఒకే స్థానంలో కొనసాగుతున్న ఉద్యోగులను బదిలీ చేయాలంటూ సహోదయోగులు, ప్రజలు కోరుకుంటున్నారు ముఖ్యంగా ప్రధానమైన శాఖలో బదిలీలు జరిగితేనే బాగుంటుందని కొంతమంది సీనియర్లు ఎన్నో ఏళ్లుగా ఒకే చోట ఉండి పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఉన్నతాధికారులకు గౌరవ మర్యాదలు ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్ల జిల్లా పరిపాలన కలెక్టరేట్, అన్ని హెడ్ డిపార్ట్మెంట్లు, మండల కార్యాలయాలలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్యోగుల నియామకాలను సమీక్షించి, ప్రభుత్వ బదిలీ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి పారదర్శకమైన, సమర్థవంతమైన పరిపాలనను నిర్ధారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.